teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 179 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 25 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## సింగరేణి కార్మికులకు ప్రభుత్వం దీపావళి బోనస్ ప్రకటన

రూ.358 కోట్లు విడుదల చేస్తున్నట్టు భట్టి వెల్లడి

నేడు కార్మికుల ఖాతాల్లో జమకానున్న బోనస్





.. వివరాలు 2లో

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు


## ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తామని హామీ

## సహకరించాలంటూ ఉద్యోగులను కోరిన సీఎం



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ప్రభుత్వానికి సహకరించాలంటూ ఉద్యోగులను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గురువారం ఉద్యోగ సంఘాలతో సమావేశమైన సీఎం ఆర్థికేతర అంశాలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. సబ్ కమిటీ ఛైర్మన్‌గా భట్టి విక్రమార్క,శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉద్యోగుల సమస్యలపై త్వరలో సబ్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

హైదరాబాద్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): రేపు సాయంత్రంలోపు డీఏలపై స్పష్టత ఇస్తామని రేవంత్ తెలిపారు. భేటీ అనంతరం జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ, 51 డిమాండ్లపై సీఎం మాతో చర్చించారని 11 ఏళ్ల తర్వాత మంచి చర్చలు జరిగాయన్నారు. గతంలో ఇలాంటి చర్చలు జరగలేదన్నారు. 317 జీవో, హెల్త్ కార్డులు, డీఏలు, పీఆర్సీ, సీపీఎస విధానంప కూడా చర్చించినట్లు ఆయన తెలిపారు. దీపావళి తర్వాత కేబినెట్ సబ్ కమిటీ 51 సమస్యలపై చర్చిస్తుందని తెలిపారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్‌పై ఈఎన్సీని ప్రశ్నించిన కమిషన్

### నిజాలు మాత్రమే చెప్పాలని హెచ్చరిస్తూ ప్రశ్నలు

### కాళేశ్వరం ఆలోచన గత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే

కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ పై ఇవాళ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ ప్రశ్నించింది. నిజాలు మాత్రమే చెప్పాలని, డాక్యుమెంట్లను ఆధారంగా చూపాలని హెచ్చరిస్తూ ప్రశ్నల వర్షం కురిపించింది. కమిషన్ ముందు నిరాధార వ్యాఖ్యలు చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

హైదరాబాద్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం డీపీఆర్ తయారీ నిర్ణయం ఎవరు ఎప్పుడు తీసుకున్నారని అడగగా 2016లో అప్పటి ముఖ్యమంత్రి రివ్యూ ఏర్పాటు చేశారని, ఆయన ఆధ్వర్యంలో నిర్ణయం జరిగిందని చెప్పారు. కాళేశ్వరం ఆలోచన గత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని చెప్పారు. ఆయన రివ్యూకు పిలిచే వరకు తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కేంద్ర జలవనరుల సంఘం ఆమోదం తర్వాత మార్పులు జరిగాయా..? అని

మిగతా 2 లో




## రూ.650 కోట్లతో వరంగల్‌లో రైల్వే మ్యానుఫ్యాక్చర్ యూనిట్

### త్వరలో ఏర్పాటు కానున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

దేశంలోనే సౌత్ సెంట్రల్ రైల్వేలో పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్ లైన్ లు ఎలక్ట్రిఫికేషన్ పరిధిలో జరగుతున్ననాయని ఆయన తెలిపారు. రైల్ నిలయంలో ఎంపీలతో దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, కర్ణాటక ఎంపీలతో సమావేశమైయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి, ఎంపీలు కావ్య, రఘునందన్ రావు, డీకే అరుణ లు పాల్గొన్నారు.

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్వే మ్యానుఫ్యాక్చర్ యూనిట్ త్వరలో ఏర్పాటు కానుందని మినిస్టర్ కిషన్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. రైల్వే వ్యాగన్లు, కోచ్‌లు, ఇంజన్లు తయారు చేయాలనేదే కేంద్ర ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఈ మీటింగ్ లో

మిగతా 2 లో

## వీఆర్‌వోలను తిగిరి విధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి మరో కీలక ప్రకటన



02

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు

బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించిన తిరుపతన్న

బెయిల్ పిటిషన్ రిజెక్ట్ చేసిన సుప్రీం కోర్టు



02

## హైడ్రా, మూసీ సుందరీకరణపై టిపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

కుంటల ఆక్రమణ దారులకు భయం పుట్టేలా చేశాం




02



## దసరా పండుగకు టీజీఎస్ఆర్టీసీకి భారీ ఆదాయం

ఏకంగా రూ.307 కోట్లకు పైగా ఆదాయం

.. వివరాలు 2లో



## పార్టీ ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో విచారణ

డివిజన్ బెంచ్ ను ఆశ్రయించిన అసెంబ్లీ సెక్రెటరీ

వచ్చే నెల 4కు విచారణను వాయిదా

.. వివరాలు 2లో



## తెలంగాణ సింగరేణిపై అదానీ కన్ను

### దొంగల నుంచి తెలంగాణను కాపాడుకోవాలి

### తెలంగాణను సాధించిన కేసీఆర్ నాయకత్వంలో నడుద్దాం: కేటీఆర్

సింగరేణి మీద అదానీ కన్ను ఉన్నదని, ఈ దొంగల నుంచి తెలంగాణను కాపాడుకోవాలంటే మనకు ఉన్న ఒకే ఒక్క శక్తి కేసీఆర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ నాయకత్వంలో నడుద్దాం, ఈ దొంగల చేతి నుంచి రాష్ట్రాన్ని రక్షించుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

ఆదిలాబాద్ జిల్లా, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్) : ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నల్లగొండ జిల్లా రామన్నపేటలో అదానీ కొత్త సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో నిన్న

మిగతా 2 లో



02

## రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుళ్ల భార్యల ఆందోళన

తక్షణమే వన్ పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్

బెటాలియన్ల ముందు ధర్నాకు దిగిన కానిస్టేబుళ్ల భార్యలు

ఎక్స్ వేదికగా స్పందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

పోలీసులే తమ సోదరుల భార్యలను ఈడ్చుకపోవడం బాధాకరం

## తెలంగాణలో పెట్టుబడులకు జర్మనీ ఆసక్తి

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు జర్మనీలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్లాండ్ కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృదం ఆ మంత్రి డానియేలా ష్మిట్ ఆధ్వర్యంలో గురువారం సచివాలయంలో

మిగతా 2 లో



## మూసీ పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ అవినీతికి ప్లాన్

పథకాలు, హామీలు అమలు చేయలేక పోతుంది సర్కార్

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సెటైర్లు

హైదరాబాద్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మూసీ పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున అవినీతికి ప్లాన్ చేసిందని ఆరోపించారు కేంద్రమంత్రి బండి సంజయ్. సంక్షేమ పథకాలను అమలు చేయలేక, ఎన్నికల హామీలు అమలు

మిగతా 2 లో

# రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుళ్ల భార్యల ఆందోళన





హైదరాబాద్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): బెటాలియన్లలో పని చేస్తున్న పోలీసు కానిస్టేబుళ్ల చేత కూలీ పనులు చేయిస్తున్నారని, తక్షణమే వన్ పోలీస్ విధానం అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుళ్ల భార్యలు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. బెటాలియన్ల ముందు ధర్నాకు దిగిన కానిస్టేబుళ్ల భార్యలపై మహిళా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళనకు దిగిన మహిళలపై చేయి చేసుకుంటూ బలవంతంగా పోలీసు జీపుల్లో ఎక్కించారు. ఈ ఘటనలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. బెటాలియన్లలో కానిస్టేబుల్స్‌గా కొనసాగుతున్న తమ భర్తలకు న్యాయం చేయాలని పోరాడుతున్న వారి భార్యలపై యూనిఫాంలో ఉన్న మరో మహిళా కానిస్టేబుల్ చేయి చేసుకునే స్థాయికి ఎదిగింది కాంగ్రెస్ పాలనలో ఈ రాష్ట్రం. ఒక గొప్ప చరిత్ర ఉన్న తెలంగాణ పోలీసు డిపార్ట్‌మెంట్ పరువును రేవంత్ రెడ్డి దిగజార్చారు. రేవంత్ రెడ్డి నిజంగా చరిత్రలో నిలిచిపోతారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఇది పూర్తిగా తప్పు.. ఖండించదగ్గ విషయమని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి పోలీసు కుటుంబాల గోస వినే సమయం లేనట్లుంది. కనీసం మీరైనా తక్షణమే స్పందించి, సున్నితమైన ఈ సమస్యను పరిష్కరించాలని డీజీపీని ఆర్ఎస్పీ కోరారు. పోలీసుల మనసుల్లో అశాంతి ఉండకూడదు. పోలీసు బాసులు అశాంతిని దరిచేరనీయకుండా చూడాలన్న విషయం మీకు తెల్వనిది కాదు. ఈ వివాదం మరింత ముదిరితే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి మరింత విషమిస్తుంది. ఇప్పటికే పట్టపగలే మర్డర్లు జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేడు. అందుకే దయచేసి కొంత కాలం పాత పద్ధతి లోనే రికార్డెడ్ పర్మిషన్ (RP) ని కొనసాగించండి.

అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అప్పుడు కొత్త ప్రయోగం చేయండి అని డీజీపీకి ఆర్ఎస్పీ సూచించారు. పోలీసులే తమ సోదరుల భార్యలను ఈడ్చుకుంటూ పోవడం చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి. మనందరి మూడు దశాబ్దాల సర్వీసులో డీజీపీలు ఎవ్వరూ ఈ పరిస్థితిని రానివ్వలేదు. ఎంతో అనుభవం ఉన్న మీరు కూడా ఇలాంటి పరిస్థితి ని రానివ్వరనే ఆశ నాకుంది. దయచేసి 'ఏక్ పోలీస్' మీద వేగంగా ఒక కమిటీ వేయండి. ఇప్పుడున్న కన్వర్షన్ సిస్టం అంతగా ఫలితాలు ఇస్తున్నట్లు లేదు. అప్పటి తరానికి ఈ తరానికి చాలా తేడాలున్నాయి.. గమనించగలరు అని డీజీపీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

## తెలంగాణలో పెట్టుబడులకు జర్మనీ ఆసక్తి



మొదటి పేజీ తరువాయి

శ్రీధర్ బాబుతో భేటీ అయింది. ఈ సమావేశంలో చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కూష్లెర్, హైదరాబాద్ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసాయనాలు, ఫార్మా ఉత్పత్తి, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వామ్యం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చించారు. సులభతర వాణిజ్య విధానాలు, తక్షణ అనుమతుల జారీలో తెలంగాణా అగ్రగామిగా ఉందని ఈ సందర్భంగా డానియెల్ బృందానికి మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక తయారీ, పరిశోధనలను ప్రోత్సహించే ప్రపంచ స్థాయి వ్యవస్థను నిర్మించడంపై రాష్ట్రం దృష్టి పెట్టిందని తెలిపారు. రెండు ప్రాంతాల మధ్య సారూప్యతలను గుర్తించడం ద్వారా, పరస్పర ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తే బాగుంటుందని శ్రీధర్ బాబు సూచించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణా ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందని, నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా రైన్లాండ్, తెలంగాణా రాష్ట్రాలు ఇకపై 'సిస్టర్ స్టేట్' సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. హైదరాబాద్ లో జరిగే బయో ఏషియా-2025 సదస్సుకు హాజరు కావాలని డానియెల్ బృందాన్ని శ్రీధర్ బాబు కోరారు. రైన్లాండ్ ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని ష్మిట్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది. సమావేశంలో టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ విభాగం సిఇఓ శక్తి నాగప్పన్ లు పాల్గొన్నారు.

## దసరా పండుగకు టీజీఎస్ఆర్టీసీకి భారీ ఆదాయం



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): దసరా పండుగ టీజీఎస్ఆర్టీసీకి భారీ ఆదాయం తీసుకొచ్చిపెట్టింది. దసరా, బతుకమ్మ పండుగలను దృష్టిలో పెట్టుకొని అధిక బస్సులను నడిపారు. ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ మధ్య 15 రోజుల వ్యవధిలో కోట్లాది మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. దీంతో ఈ పండుగ ఆర్టీసీకి ఏకంగా రూ.307 కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 7 కోట్ల 7 లక్షల 73 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీలో ప్రయాణించారని టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది. దీంతో ఈ 15 రోజుల్లో ఆర్టీసీకి రూ.307.16 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా 10,512 అదనపు బస్సులను మళ్లించినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. పండుగ వేళ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో రిజర్వేషన్ సౌకర్యాన్ని కూడా కల్పించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపించింది. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు సైతం ఆర్టీసీ అదనపు బస్సులను నడిపించింది. ఈనెల 9, 10, 11 తేదిల్లో ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో ప్రయాణించినట్లు ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు.

## సింగరేణి కార్మికులకు ప్రభుత్వం దీపావళి బోనస్ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి బోనస్ ప్రకటించింది. బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల చేస్తున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ప్రతి కార్మికుని ఖాతాలో శుక్రవారం రూ. 93,750 జమ అవుతాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించడం ఆనందంగా ఉందని భట్టి ట్వీట్ చేశారు. బోనస్ ప్రకటించడంపై సింగరేణి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు దసరా బోనస్ ఇచ్చింది. ఒక్కో శాశ్వత ఉద్యోగికి సగటున రూ.1.90 లక్షలు జమ అయ్యాయి. బోనస్ కింద తొలిసారిగా ఒప్పంద కార్మికులకూ రూ.5 వేల చొప్పున అందజేశారు. గతేడాది సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాల ఆధారంగా దసరా బోనస్‌ను ప్రకటించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సింగరేణిలో 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులున్నారు. ఒక్కొక్కరికీ బోనస్ కింద సగటున రూ.1.90 లక్షలు అందించనున్నాం. గతేడాది రూ.1.70 లక్షలు మాత్రమే అందింది. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు చరిత్రలోనే తొలిసారిగా ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. ఒక్కొక్కరికీ రూ.5 వేల చొప్పున బోనస్‌ను అందజేస్తున్నాం అని భట్టి స్పష్టం చేశారు.

## పార్టీ ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో విచారణ



హైదరాబాద్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల కేసు హైకోర్టుకు చేరిన విషయం తెలిసిందే. గతంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లో అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్ కు హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కాగా హైకోర్ట్ సింగిల్ బెంచ్ తీర్పుపై అసెంబ్లీ సెక్రెటరీ డివిజన్ బెంచ్ ను ఆశ్రయించారు. కాగా నేడు డివిజన్ బెంచ్ ఎదుట ఈ కేసు విచారణకు వచ్చింది. నెల రోజుల్లో షెడ్యూల్ ఖరారు చేయాలన్న సింగిల్ బెంచ్ తీర్పుపై విచారణ మొదలు పెట్టగా ఈ కేసులో తమ వాదనలు వినిపించేందుకు తెలంగాణ అడ్వకేట్ జనరల్ గడువు కోరారు. దీంతో వచ్చేనెల 4కు విచారణను వాయిదా వేసింది కోర్ట్.

## తెలంగాణ సింగరేణిపై అదానీ కన్ను



మొదటి పేజీ తరువాయి

ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. రామన్నపేట రైతులు, ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి, భారీ ర్యాలీ తీసి.. ఈ కాలుష్య పరిశ్రమ మాకొద్దు, అదానీ ఫ్యాక్టరీ మాకొద్దు అని నినదించారు. స్థానికంగా ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను కూడా అదానీకి కట్టబెడుతారు. బెల్లంపల్లి దేవాపూర్‌లోని ఓరియంటల్ ఫ్యాక్టరీ మీద కూడా అదానీ కన్ను పడ్డది. దాన్ని అదానీ కొనబోతున్నాడు. దాన్ని బుక్క పెడుతడు. ఇక ఆదిలాబాద్ సీసీఐ తర్వాత సింగరేణిని కూడా బుక్క పెడుతడు. సింగరేణి మీద కూడా అదానీ కన్ను ఉన్నది అని కేటీఆర్ తెలిపారు. ఈ కాంగ్రెసోళ్లు, బీజేపీళ్లు తోడు దొంగలు. మోదీని రాహుల్ గాంధీ దొంగ అంటడు. మోదీని బడేభాయ్ అని రేవంత్ అంటడు. అదానీ మోసగాడు అని రాహుల్ అంటడు.. రేవంత్ రెడ్డి అదానీ మా దోస్తు అని అంటడు. వీళ్లంతా దందాలు చేసి.. రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ దొంగల నుంచి తెలంగాణను కాపాడుకోవాలంటే మనకు ఉన్న ఒకే ఒక్క శక్తి కేసీఆర్ తప్ప ఇంకెవరు దిక్కులేరు. ఎప్పటికైనా ఎన్నటికైనా ఈ రాష్ట్ర రైతాంగానికి, యువతకు, ఆడబిడ్డలకు, వృద్ధులకు శ్రీరామ రక్ష కేసీఆర్ నాయకత్వమే. బీఆర్ఎస్ పార్టీనే అండగా ఉటుంది. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ నాయకత్వంలో నడుద్దాం. తెలంగాణను మళ్లీ పట్టాలెక్కిద్దాం. ఈ దొంగల చేతి నుంచి రాష్ట్రాన్ని రక్షించుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## మూసీ పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ అవినీతికి ప్లాన్



మొదటి పేజీ తరువాయి

చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని సెటైర్లు వేశారు. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇండ్ల కూల్చివేతకు బీజేపీ వ్యతిరేకం అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ తీరును నిరసిస్తూ మూసీ బాధితుల పక్షాన రేపు(శుక్రవారం) ఇందిరాపార్క్ వద్ద బీజేపీ చేపట్టబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. మూసీ బాధితులు, ప్రజలు పెద్దఎత్తున మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో బండి సంజయ్ ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మూసీ పునరుజ్జీవం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్ల కూల్చివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. మూసీ పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున అవినీతికి తెరదీసింది. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ పార్టీ రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి ఏటీఎంలా వాడుకుంది. రూ.లక్షన్నర కోట్లు అప్పు చేసి మూసీని కాంగ్రెస్‌కు ఏటీఎంలాగా మార్చాలనుకుంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. గత పాలకులు చేసిన దాదాపు రూ.6 లక్షల కోట్ల పైచిలుకు అప్పులకు 10 నెలల్లోనే రూ.60 వేల కోట్లు వడ్డీల రూపంలో చెల్లిస్తున్నారు. ఉద్యోగులకు జీతాలివ్వడం గగనమైంది. సంక్షేమ పథకాలను అమలు చేయలేక, ఎన్నికల హామీలు అమలు చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. మూసీ ప్రక్షాళన పేరుతో గత మూడు దశాబ్దాలుగా జైకా, జపాన్ నిధులు కూడా ఖర్చు చేసినా ఒరిగిందేమీ లేదు. పాలకులు చేస్తున్న అప్పుల భారమంతా వివిధ రకాల పన్నుల రూపంలో ప్రజలపై భారం పడుతోంది. తెలంగాణలో 92 శాతం కుటుంబాలు అప్పుల్లో ఉన్నారు. రాష్ట్రంలో ఒక్కో కుటుంబంపై సగటున రూ.1,29,599 అప్పు ఉంది. మూసీ పేరుతో రూ.లక్షన్నర కోట్ల అప్పు చేసి ప్రజలపై మోయలేని భారం మోపడం దుర్మార్గం. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇండ్ల కూల్చివేతకు వ్యతిరేకం' అని పేర్కొన్నారు.

## రూ.650 కోట్లతో వరంగల్‌లో రైల్వే మ్యానుఫ్యాక్చర్ యూనిట్




మొదటి పేజీ తరువాయి

పాల్గొన్న ఎంపీలు ఆయా నియోకవర్గాల పరిధిలో జరుగుతున్న పనులు, చేపట్టాల్సిన రైల్వే నిర్మాణాల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఐదు వందే భారత్ రైళ్ల సంఖ్యను రానున్న రోజుల్లో పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు కిషన్ చెప్పారు. దక్షిణ మధ్య రైల్వేలో 40 రైల్వే స్టేషన్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ రూ.430 కోట్లతో పూర్తయ్యిందన్నారు. ఎంఎంటీఎస్ లైన్ ప్రస్తుతం గట్కేసర్ వరకు ఉంది. దాన్ని రాయగిరి, యాదాద్రి వరకు పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ ఏడాది రూ.6వేల కోట్ల బడ్జెట్ సాంక్షన్ అయ్యిందని ఆయన తెలిపారు. ఆన్ గోయింగ్ వర్క్ జరుగుతున్నాయని కిషన్ రెడ్డి చెప్పారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ పై ఈఎన్సీని ప్రశ్నించిన కమిషన్

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించగా.? సైట్ కండిషన్ ఆధారంగా మార్పులు జరిగాయని వివరించారు. ఎవరు మోడిఫికేషన్ చేశారన్న కమిషన్ ప్రశ్నకు.. హై పవర్ కమిటీ ఆదేశాల మేరకు చేశామని చెప్పారు. మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సూచించిందన్నారు. ప్రభుత్వం, అధికారుల ప్రమేయం లేకుండానే వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించింది.

## వీఆర్‌వోలను తిగిరి విధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు

హైదరాబాద్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి మరో కీలక ప్రకటన చేశారు. వీఆర్‌వోలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. మళ్లీ వారిని తిగిరి విధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు ప్రారంభించిందన్నారు. ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో వీఆర్‌వోల అంశంపై మాట్లాడారు. గత ప్రభుత్వం వ్యవస్థను ధ్వంసం చేసిందన్నారు. అందుకే వీఆర్‌వో వ్యవస్థను మళ్లీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని తెలిపారు. ధరణి పోర్టల్ లో అక్రమాల నిగ్గు తేలుస్తామన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న ఏఎస్పీ మేకల తిరుపతన్న బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. గతంలో మేకల తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ సుప్రీం కోర్టు రిజెక్ట్ చేసింది. తాజాగా, మేకల తిరుపతన్న మరోసారి సుప్రీం కోర్టులో కొత్త పిటిషన్ దాఖలు చేశాడు. గురువారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపి, తెలంగాణ ప్రభుత్వాన్ని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 27కి వాయిదా వేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణలో రాజకీయ మరియు సాంఘికంగా పెద్ద చర్చకు దారితీసింది, ఇది ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు పెంచింది. ఈ పరిణామాలు కేసు ఆడే విధానాన్ని ప్రభావితం చేయవచ్చు మరియు తెలంగాణ ప్రభుత్వానికి ఎదురయ్యే సవాళ్లను మరింత పెంచవచ్చు.

## హైడ్రా, మూసీ సుందరీకరణపై టిపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): హైడ్రా, మూసీ సుందరీకరణపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలు వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని సూచించారు. మా ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే పేదలు, రైతులు, మహిళల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశామని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో కావాలనే మాపై బురద జల్లుతున్నారని మండిపడ్డ మహేష్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం మీద విషం చిమ్మేందుకు సోషల్ మీడియాలో భారీగా ఖర్చు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రభుత్వం చేస్తున్న మంచిపనులపై ప్రజల మనసుల్లో అపనమ్మకాలను పెంచుతున్నారని అన్నారు. ప్రజలు ప్రతిపక్షాల మాయలో పడకుండా వాస్తవాలను గ్రహించాలని సూచించారు. బీఆర్ఎస్ 10 ఏళ్లలో 70 వేల ఉద్యోగాలు ఇస్తే మేము కేవలం 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలియజేశారు. హైడ్రా ద్వారా చెరువుల, కుంటల ఆక్రమణ దారులకు భయం పుట్టేలా చేశామని హైదరాబాద్ లో చెరువులు, నాలాలు ఆక్రమించి వర్షపు నీరు కాలువల్లోకి వెళ్ళకుండా చేసి చిన్న వర్షాలకే నగరం జలమయం అయ్యేలా చేస్తే బాగుంటుందా అని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళన వలన మూసీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా జీవించేలా చేస్తామని, మూసీ నదికి పర్యాటక శోభ తెస్తామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఇజ్రాయిల్ తరహా పోరాటమే శరణ్యమా

నిరంతరం నిప్పుల మధ్యలో మండే కశ్మీర్‌కు మంచి రోజులు వచ్చాయని అనుకున్నారంతా! 370 ఎత్తేశాం.. అభివృద్ధి చేసేశాం అని చెప్పుకుంది కేంద్రం. పదేళ్ల తర్వాత జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలొచ్చాయ్ ప్రజాస్వామ్యం బతికిందని సంతోషపడ్డారు చాలా మంది. ఏకంగా, ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే తాజాగా ఉగ్ర దాడులు జరిగాయి. భారతదేశంలో అత్యంత ఉద్రిక్తతల నడుమ నలుగుతున్న ప్రదేశం జమ్మూ కశ్మీర్. రాష్ట్ర హోదా పోయి.. కేంద్ర పాలనలోకి వెళ్లిన కొన్నాళ్ల పాటు ఈ ప్రాంతంలో పరిస్థితులు సద్దుమణిగాయని అంతా అనుకున్నారు. అయితే, చాప కింద నీరులా వ్యాపించిన ఉగ్రవాద చర్యలు మాత్రం ఆగలేదు. ఈ మధ్య కాలంలో అవి మరింత ఊపందుకున్నాయి. గత కొన్ని నెలలుగా కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులు పెరిగాయి. యాంటీ టెర్రర్ ఆపరేషన్లలో వీర జవానులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల కశ్మీర్ ఎన్నికలు ప్రశాంతంగానే జరిగినప్పటికీ.. ఎన్నికలు పూర్తయిన పది రోజుల తర్వాత, తాజాగా ఉగ్రవాదులు ఏడుగుర్ని పొట్టన పెట్టుకున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మళ్లీ 1990ల్లో పరిస్థితి చూడాల్సి వస్తుందనే భయం పట్టుకుంది. అందుకే, ఉగ్రమూకల ఉనికిని పూర్తిగా తుడిచేయడానికి భారత్ ఏం చేయాలనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం, మిడిల్ ఈస్ట్‌లో ఉగ్రవాదంపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్‌లా, భారత్ కూడా మిలిటెన్సీపై యుద్ధం ప్రకటించాలా అనే సందేహాలు కలుగుతున్నాయి. కశ్మీర్‌లో కొత్తగా ఏర్పడిన ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వానికి ఉగ్రవాదులు దాడులతో స్వాగతం పలికినట్లు కనిపిస్తోంది. ఎన్నికలకు ముందు కొంత ఉద్రిక్త పరిస్థితులు చూసినప్పటికీ.. ఎన్నికల ప్రక్రియ సమయంలో అంతా సజావుగానే జరిగింది. ఇక, ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా కొత్త ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల తర్వాత కశ్మీర్ మళ్లీ ఉలిక్కిపడింది. ఉగ్ర మూకలు ఒక్కసారిగా రెచ్చిపోయారు. సామాన్యులే టార్గెట్‌గా జరిగిన ఈ దాడిలో ఉగ్రవాదులు ఏడుగురిని హతమార్చారు. శ్రీనగర్–లేహ్ జాతీయ రహదారిపై టన్నెల్ నిర్మాణ పనుల ప్రాంతంలో ఉన్న ఒక వైద్యుడు, ఐదుగురు స్థానికేతరులను చంపేశారు. అక్టోబర్ 20 సాయంత్రం ఈ ఘటన జరిగింది. గందర్‌బాల్‌లోని గగంగీర్ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ కంపెనీ క్యాంపు సైట్‌కు సమీపంలో గుర్తుతెలియని సాయుధులు వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపాయి. పనులు చేస్తున్న స్థానికులు, స్థానికేతర కార్మికులు, ఇతర సిబ్బందిపై ఇద్దరు ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఇద్దరు ఉద్యోగులు అక్కడికక్కడే మృతిచెందగా, ఐదుగురు ఆస్పత్రిలో మరణించారు. మరో ఐదుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంతా ప్రశాంతంగా ఉంటుందని, ప్రజలకు రక్షణ కల్పిస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం ప్రకటించిన వారం రోజులకే సామాన్యులపై దాడి జరగడం ఇప్పుడు ఆందోళనను పెంచుతోంది. తాజా ఉగ్రదాడిలో మృతిచెందిన వారిలో బుద్గామ్‌కు చెందిన డాక్టర్ షెహనవాజ్‌తో పాటు కార్మికులు, ఫహీమ్ నజీర్, కలీం, మహ్మద్ హనీఫ్, శశి అబ్రోల్, అనిల్ శుక్లా, గుర్మిత్ సింగ్‌లు ఉన్నారు. అయితే, ఉగ్రదాడిపై సమాచారం అందుకున్న భద్రతా బలగాలు వెంటనే రంగంలోకి దిగాయి. ఘటన స్థలాన్ని చుట్టుముట్టాయి. ఉగ్రవాదుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టాయి. అయితే, దీనికి ముందు, అక్టోబర్ 18న షోపియాన్ ప్రాంతంలో ఉగ్రదాడుల్లో బుల్లెట్ గాయాలతో ఓ బిహార్ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన జరిగిన రెండు రోజులకే మరో ఉగ్రదాడి జరగడంపై సర్వత్రా ఆందోళన నెలకొందికాగా, కశ్మీర్‌లో ఉగ్రదాడిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. ఉగ్రమూకలను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. కాల్పుల ఘటనను జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కూడా.. నిరాయుధ అమాయక ప్రజలపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కశ్మీర్ నుండి ఉగ్రవాదాన్ని తుడిచేయాలని పిలుపునిచ్చారు. జమ్మూకశ్మీర్‌లో, ఇటీవలి కాలంలో, పౌరులే లక్ష్యంగా దాడులు చేసి హతమార్చుతున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. అయితే, జమ్మూ కశ్మీర్‌లని గాందర్బల్ జిల్లాలో ఉగ్ర దాడులు వెనుక లష్కరే తొయిబా అనుబంధ శాఖ ప్రమేయం ఉన్నట్లు భారత ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' సంస్థ ఈ ఉగ్రదాడికి పాల్పడినట్లుగా స్థానిక మీడియాల్లో కథనాలు వచ్చాయి. రెసిస్టెన్స్ ఫ్రంట్ చీఫ్ షేక్ సజ్జద్ గుల్ ఈ దాడికి సూత్రధారి అని గుర్తించినట్లు సమాచారం. సజ్జద్ ఆదేశానుసారమే ఉగ్రవాదులు, కశ్మీరేతరుల్ని లక్ష్యంగా చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. కాగా, కశ్మీరీయేతరులే లక్ష్యంగా ఉగ్రవాదులు జరుపుతున్న ఈ దాడులను భద్రతా బలగాలు సీరియస్‌గా తీసుకున్నాయి. ఉగ్రవాదులను ఏరివేసేందుకు ఘటన జరిగిన ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఉగ్రవాదులు తప్పించుకోకుండా.. డేగకన్నుతో వేట సాగిస్తున్నారు. ఉగ్రమూకలను ఏరివేసేందుకు పకడ్బందీగా ముందుకు కదులుతున్నారు. ఇందుకోసం భారీ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇటీవలి ఈ దాడులకు సంబంధించి, భద్రతా దళాలు ఇద్దరు ఉగ్రవాదులను పట్టుకున్నాయి. పూంచ్ జిల్లాలోని సూరంకోట్ నుంచి ఉగ్రవాదులను పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్టోబరు 18న ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్‌ల ఆధారంగా పూంచ్ సెక్టార్‌లో భారత సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో ఉగ్రవాదులు అబ్దుల్ అజీజ్, మన్వర్ హుస్సేన్ పట్టుబడ్డారు. భద్రతా దళాలు అనుమానితుల నుండి ఆయుధాలు, మందుగుండు సామగ్రి, గ్రెనేడ్‌లను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఇద్దరు ఉగ్రవాదులా? మతపరమైన ప్రదేశాలు, ఆసుపత్రులపై గ్రెనేడ్ దాడులు చేశారనీ. టెర్రర్ ఫైనాన్సింగ్, దేశ వ్యతిరేక ప్రచారం, ఆయుధాల స్మగ్లింగ్‌తో సహా ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహించడంలో పాలుపంచుకున్నారని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ టెర్రర్ నెట్‌వర్క్‌లను నిర్మూలించడంలో కీలకమైన దశను సూచిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గగాంగీర్‌లో జరిగిన ఈ ఉగ్రదాడిని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా కూడా ఖండిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ నాయకత్వానికి భారత్‌తో సత్సంబంధాలు కావాలంటే ఉగ్రవాదాన్ని అంతం చేసి, జమ్మూ కశ్మీర్ ప్రజలను గౌరవంగా జీవించేలా చేయాలని కోరారు. 'భారత్‌తో సత్సంబంధాలు కావాలంటే, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి ముగింపు పలకాలని పాకిస్తాన్ నాయకత్వానికి చెప్పాలని అనుకుంటున్నాని అన్నారు. కశ్మీర్‌లో అమాయక ప్రజలను చంపితే చర్చలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. 'కశ్మీర్ పాకిస్థాన్ నహీ బనేగా?', ఉగ్రవాదాన్ని అంతం చేసే సమయం వచ్చింది, లేకపోతే ఫలితాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిలకై ఛలో కలెక్టరేట్

- విద్యార్థుల పట్ల వివక్షతే పెండింగ్ ఫీజుల బకాయిలు
- ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు
- ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా..?
- కాంగ్రెస్ తెచ్చిన రీయింబర్స్మెంట్ పథకానికి కాంగ్రెస్సే తూట్లు
- ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్




ములుగు, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లని, ఫీజు బకాయిల విడుదలపై అనాడు సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ విద్యార్థుల పట్ల వివక్షతను చూపుతుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్ మండిపడ్డారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా సమితి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వందలాదిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శనతో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు కలెక్టరేట్ లోకి చొచ్చుకు పోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే



మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు కళాశాలల యామాన్యాలు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మేము కళాశాలలను నడుపలేమని ఆవేదన వ్యక్తం చేస్తూ గత కొద్ది రోజుల క్రితం నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేకపోగా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం దేనికి సంకేతం అని అన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్దిపొందారని, కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తూ తూట్లు పొడుస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మొద్దు నిద్రను వీడి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున దశల వారిగా ఉద్యమిస్తామని, త్వరలో ఛలో సచివాలయం నిర్వహిస్తామని ఎన్ ఎ స్టాలిన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ దివాకర్ టి.ఎస్ గారికి సమస్యలతో కూడిన మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, జిల్లా నాయకులు అనుముల రాజు కుమార్, త్రికోవేల వేణు, అవాల హతిష్, భూక్య రోహిత్, శిరీష, సౌజన్య, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం

- పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదలపై నిర్లక్ష్యం
- ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిలకై ఛలో కలెక్టరేట్

వరంగల్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లాని, ఫీజు బకాయిల విడుదలపై అనాడు సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్ మండిపడ్డారు. గురువారం ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిలా పార్క్ నుండి విద్యార్థులు ర్యాలీగా కలెక్టరేట్ లో వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్ ధర్నానుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక




ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు కళాశాలల యామాన్యాలు తమ సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మేము కళాశాలలను నడుపలేమని ఆవేదన వ్యక్తం చేస్తూ నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేకపోగా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం దేనికి సంకేతం అని అన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్దిపొందారని, కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తూ తూట్లు పొడుస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మొద్దు నిద్రను వీడి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, త్వరలోనే ఛలో సచివాలయం నిర్వహిస్తామని ఎన్ ఎ స్టాలిన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన అధికారి శ్రీకాంత్ కు సమస్యలతో కూడిన మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దిడ్డి పార్థ సారథి, ల్యాదల్లా శరత్, నాయకులు అభిరామ్, రాకేష్, శ్రీధర్, శివకుమార్, సంతోష్, రాజు, ఖలీల్, ప్రభాస్, సోను విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికీ నాణ్యమైన భోజనం అందించాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రతి విద్యార్థికీ నాణ్యమైన భోజనం అందించేలా మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పల్లె ప్రకృతి వనాలు, రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగింపు, స్వచ్ఛదనం – పచ్చదనం, మొక్కల సంరక్షణ చర్యలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన తదితర అంశాలపై గురువారం మండల ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయాలని ఆదేశించారు. అలాగే మెనూ పాటిస్తున్నారా లేదా పరిశీలన చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు మండల పర్యటనలో తప్పని సరిగా హాస్టల్స్, పాఠశాలలు తనిఖీ చేయాలని, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించి ఎక్కడైనా లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు. తనిఖీలలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలు వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. మండల, మండల ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనల్లో విద్యార్థులతో కలసి భోజనం చేయాలని తెలిపారు. అధికారుల పర్యటనల్లో గుర్తించిన సమస్యలను తక్షణం ఆయా శాఖల దృష్టికి తెచ్చి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రహదారులు వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణకు ప్రతి శుక్రవారం నీళు పోసే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. మండలాల్లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను పరిశీలన చేయాలని ఆయన తెలిపారు. ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లో వర్మి కంపోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాలు నిర్వహణ లోపం వల్ల అపరిశుభ్రంగా మారాయని తాను గురువారం కాళేశ్వరంలో పల్లె ప్రకృతి వనం పరిశీలించాలని, పిచ్చి మొక్కలతో నిరుపయోగంగా ఉందని వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 4వ బెటాలియన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



మామునూర్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామూనూరు నాలుగవ బెటాలియన్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బెటాలియన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ బి. రామ్ ప్రకాష్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు వారికి బెటాలియన్ సిబ్బంది వివిధ రకాలైన ఆయుధాలు వాటిని ఉపయోగించే విధానం గురించి వారికి అవగాహన కల్పించారు. అలాగే బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏ ఆర్ ఎస్ ఐ ర్యాంక్ వరకు సమాజంలో పోలీస్ ప్రతిష్టను మెరుగుపరచడంలో నా పాత్ర అనే అంశంపై అలాగే ఆర్ఎస్ఐ నుంచి ఆర్ ఐ ర్యాంకు అధికారులకు సౌండ్ మైండ్ ఇన్ ఎ సౌండ్ బాడీ అనే అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రవి, సర్వర్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలి

**ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్**



మరికల్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా, మరికల్ మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరికల్ మండల తహసిల్దార్ జమిల్ సార్ గారికి మండల కేంద్రంలోని అక్రమ కట్టడాలను తొలగించాలని, అందులో రాయిచూరు వెళ్లే మార్గంలో పాండయ్య శెట్టి ఇంటిముందు మూడు బాటలో రహదారిని కబ్జా చేసుకుని, మూడంతస్తుల భవనాన్ని ఆక్రమించుకోవడం జరిగింది. ఈ కబ్జా విషయంపై సర్వే చేసి, దాని హద్దులను గుర్తించగలరు.గతంలో ఈ రహదారికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో మట్టిరోడ్లు వేయడం జరిగింది. ఇట్టి రహదారి గుండా పాండయ్య శెట్టి రైస్ మిల్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు రహదారి కలదు. కావున కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోని, నిర్మాణం చేసిన వాటిని తొలగించి, రహదారి రాకపోకులకు ప్రజలకు సౌకర్యం కల్పించాలి అని మండల తహసిల్దార్ గారికి ఇట్టి విషయంపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ పిసి నారాయణపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్, అసెంబ్లీ నాయకులు సంధ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యలో పోటీపడుతూ ప్రతిభ చాటాలి

**- విద్యార్థి దశ చాలా కీలకమైనది**
**- ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించాలి**
**- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**





ఏటూరునాగారం, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయులు తమ స్వంత పిల్లలుగా చూసుకోవాలని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యలో పోటీపడుతూ తమ ప్రతిభను చాటాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోనీ జెడ్పీ హెచ్ ఎస్ కంప్యూటర్ ల్యాబ్ లో (సి ఎస్ ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యంతొ జిల్లాకు 100 కంప్యూటర్లను సరఫరా చేయగా) అందులో 10 కంప్యూటర్లను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐటిడిపీఓ చిత్ర మిశ్రాతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యతో పాటు విజ్ఞానం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకొని ఇతర విద్యార్థులకు పోటీపడుతూ విద్యలో రాణించాలని సూచించారు. రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య పెంచాలని, అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరహాలో విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణినీ, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా చేయాలి

**- హనుమకొండ కలెక్టరేట్లో నవంబర్ 2,న సమావేశం**



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బిసి కమిషన్ ఆదేశాల మేరకు అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు, ఈ సర్వే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు, నవంబర్ రెండవ తేదీన హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు, ప్రజా సంఘాలతో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని,

అన్ని కులాల, సామాజిక వర్గాల, సర్వే పై వారి వారి కులాల లో ఉన్నటువంటి సమస్యలు రాజకీయ, ఆర్థిక, సామాజిక, అభ్యర్థనలు వినతి పత్రాలు అందజేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మేట్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఒక్కొక్కరు 6 సెట్లు, పాటు అఫిడవిట్ (20/- రూపాయల నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ పై) సమర్పించాల్సి ఉంటుందన్నారు. కావున మహబూబాబాద్ జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల కులాల ప్రతినిధులు ప్రజలు గమనించి ఈ సమావేశంలో పాల్గొనవచ్చని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి గురువారం ఒక ప్రకటనలు తెలిపారు.

# ప్రయివేట్ ఆసుపత్రుల్లో సి సెక్షన్ లు తగ్గాలి

**- ప్రతీ క్లినిక్ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**
**- ప్రతీ ట్రీట్మెంట్ కి సంబందించిన ధరల పట్టికను ప్రదర్శించాలి**
**- రోగుల వివరాలు HMIS సైట్లో అందుబాటు లో ఉంచాలి**
**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

జనగామ జిల్లా, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్లో చాలా ఎక్కువ శాతం సి సెక్షన్ ప్రసవాలు అవుతున్నాయని, హాస్పిటల్ యాజమాన్యం సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సాధారణ ప్రసవాలు, రిజిస్ట్రేషన్, స్కానింగ్ మొదలగు అంశాల మీద జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్ యాజమాన్యం వారితో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అద్వర్యంలో గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల వరకు ప్రయివేటు హాస్పిటల్ లో సి -సెక్షన్ డెలివరీ లు తగ్గాలని నార్మల్ డెలివరీలు అయ్యేలా డాక్టర్ లు చొరవ చూపాలన్నారు. సీ సెక్షన్ ఆపరేషన్ లు ఎన్ని అవుతున్నాయో అనే వివరాలను వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా అందించిన ఫార్మాట్ ప్రకారం ప్రతి నెల 5వ తారీఖు వరకు వివరాలను ఇవ్వాలన్నారు. ఏ హాస్పిటల్ వారు అయితే తీరు మార్చుకోకుండా సాధారణ ప్రసవాలు కాకుండా సి సెక్షన్ లను చేస్తున్నారో వారి పై క్లినికల్ ఎష్టబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ ప్రాక్టీస్ చేసే ప్రతీ క్లినిక్ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రీషేన్ ఇంకా అవ్వకుండా ప్రాక్టీస్ చేసుకునే హాస్పిటల్ యాజమాన్యం వచ్చే నవంబర్ 15 వరకు రిజిస్ట్రేషన్ ను తప్పకుండ చేసుకోవాలన్నారు. ఏ ట్రెట్మెంట్ ఆయిన రిజిస్ట్రేషన్ అయిన హాస్పిటల్ ద్వారా మాత్రమే జరగాలన్నారు. మహిళల ఆరోగ్యం గురించి ఆలోచించకుండా సి సెక్షన్ లు చేసే హాస్పిటల్ ల మీద అలాగే రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే హాస్పిటల్ ల మీద స్పెషల్ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందన్నారు. టీం ఇచ్చిన రిపోర్ట్ ను ఆధారం చేసుకోని ఆయా ప్రయివేట్ హాస్పిటల్ వారి మీద,ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే వారి పైన చర్యలు తప్పవన్నారు. ప్రతీ స్కానింగ్ సెంటర్ వారు ఫామ్ ఎఫ్ ను పూరించి కార్యలయంకి పంపాలని అలాగే రేడియోలజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేయాలన్నారు. ప్రతీ ట్రీట్మెంట్ కి సంబందించిన ధరల పట్టిక ను, అలాగే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రం అందరికి కనపడేలా ప్రతీ హాస్పిటల్ లో ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రయివేట్ హాస్పిటల్ లో వైద్యం తీసుకునే రోగుల వివరాలు HMIS వెబ్ సైట్ లో అందుబాటులో పెట్టాలన్నారు ఈ సమావేశంలో %dmho% డాక్టర్ రవీందర్ గౌడ్, %IMA% అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, వ్యాక్సినైజేషన్ ప్రొగ్రాం ఆఫీసర్ స్వర్ణ కుమారి, డిప్యూటీ %dmho% సుధీర్, జిల్లా లోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్ లు పాల్గొన్నారు.



# నీతి ఆయోగ్ ఇండికేటర్ దృష్టిలో పనిచేయాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య అధికారి సమీక్ష**



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): గురువారం అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక వైద్యము వ్యాధి నియంత్రణ మరియు నివారణ లక్ష్యంగా నీతి ఆయోగ్ ఇండికేటర్ దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా పనిచేసి ప్రజలకు సేవ చేయాలని, మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రతి ఒక్కరు వారి బాధ్యతలను తప్పక నిర్వర్తించాలని, సేవ చేయడమే గొప్ప ధర్మం అని, నిబద్ధతో పనిచేయాలని, మీరు అందజేసే ప్రతి సేవ చాలా గొప్పదని, ప్రతి ఒక్కరు లక్ష్యసాధన కోసం పనిచేస్తూ మాతా మరియు శిశు సంరక్షణ సేవలలో, ప్రదానంగా సిజేరియన్ ప్రసవాలను తగ్గించుతూ, సాధారణ ప్రసవాలను పెంచాలని, గర్భిణీలలో రక్త హీనతను తగ్గించాలని, 12 వారాలలోపే గర్భిణీ లను నమోదు చేసుకొని మూడవ మరియు నాల్గవ గర్భిణీ పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియ చేశారు. 100శాతం చిన్న పిల్లల టీకాల లక్ష్యాలను సాధించాలని, పుట్టుకతో వచ్చే లోపాలు కానీ, రుగ్మతలను త్వరితగతిన గుర్తించి వైద్య సేవలు అందచేయాలని సూచించారు. అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ లో భాగంగా డయబెటిస్, హైపర్ టెన్షన్ మరియు క్యాన్సర్ లను గుర్తించి పూర్తి స్థాయి చికిత్స లను అందచేయాలని, అనుమానిత టిబి రోగులను 100శాతం గుర్తించి పూర్తి స్థాయి చికిత్సను అంద చేయాలని అన్నారు. లెప్రసీ వ్యాధి కలవారిని త్వరగా గుర్తించి వారికి చికిత్సలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగము, డాక్టరు సుధీర్ రెడ్డి, వైద్య అధికారి డాక్టర్ యమున, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్ వైజర్ సిబ్బంది, యం యల్ హెచ్ పి లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటీ ఆదాయం పెంచేలా అధికారులు సేవ చేయాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



సంగెం, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): సొసైటీ ఆదాయం పెంచుకుంటూ రైతులకు సేవ చేయాలనే దృక్పథంతో అధికారులు పనిచేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా సంగెం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం పాలకమండలి మరియు అధికారులతో కలిసి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. అంతకుముందు పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకొని వస్తూ రైతులలో అవగాహన పెంచుతూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పాలకమండలి కృషి చేయాలన్నారు. రైతుల జీవితాలలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతుల సంక్షేమానికి వారి కుటుంబాల అభివృద్ధికి సొసైటీలు సేవా దృక్పథంతో చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పాలకమండలి సభ్యులు, అధికారులు, సిబ్బంది ఒక టీం వర్క్ గా పనిచేసి రైతుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. సొసైటీలు ఏర్పడినదే రైతుల సంక్షేమం కోసం అని సొసైటీ అంటే రైతులకు భరోసాగాలాగా ఉండాలన్నారు. రైతు కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది ప్రశాంత జీవనం గడపాలనెదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసి దళారుల నుండి రైతులకు రక్షణ కల్పించాలన్నారు. సొసైటీలను పటిష్టపరిచి రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలనదే తన సంకల్పమని, సహకార వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





మహదేవ్ పూర్, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను అదేశించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం దేవాలయ కార్య నిర్వహణాధికారి కార్యాలయంలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవదాయ, రెవెన్యూ, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావులు దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలు రూపకల్పనపై సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారని అట్టి సూచనల మేరకు దేవాలయ అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు చేసి వదిలిన దుస్తులు గోదావరిలో వేయకుండా ప్రత్యేకంగా ప్లాస్టిక్ డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోదావరి నది ఒడ్డున ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి నుండి వ్యర్థాలు గోదావరిలోకి వదలకుండా చేపట్టనున్న పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి రక్షణమే పనులు ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గోదావరి నది వడ్డున మహిళలు, పురుషులు పుణ్య స్నానాలు ఆచరించిన తదుపరి బట్టలు మార్చుకునేందుకు బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వచ్చే సంవత్సరం జరుగనున్న సరస్వతి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులు వాహనాలు పార్కింగ్ చేయుటకు ప్రయివేటు స్థలాలను గుర్తించి వాహనాలు పార్కింగ్ కు చర్యలు చేపట్టాలని తెలిపారు. 100 గదుల సత్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు నత్తనడకన జరుగుతున్నాయని చాలా ప్రాధాన్యత ఉన్న పనులని వేగవంతం చేయాలని సూచించారు. దేవాలయంతో పాటు పరిసరాల్లో ఓమ్ నమోశివాయా శివ నామస్మరణ వినిపించేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. గోదావరి ఘాట్ వద్ద భక్తులకు 24 గంటలు సరఫరా అయ్యే జరిగేలా పనులను త్వరగా పూర్తి చేయాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గోదావరి ఘాట్ వద్ద పురుషులకు, మహిళలకు ప్రత్యేకంగా శాశ్వత ప్రాతిపదికన 20 మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు కార్యచరణలు సిద్ధం చేయాలని పర్యాటక శాఖఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. గుండం చెరువును ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేయుటకు, సుందరీకరణకు ప్రతి పాదనలు అందించాలని సూచించారు. వ్యర్థాలు తరలింపుకు ప్రత్యేకంగా ట్రాక్టర్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిరంచి వెళ్లే గోదావరి వంతెనపై విద్యుత్ దీపాలు ఏర్పాటుకు విద్యుత్ శాఖ అధికారుల ద్వారా ప్రతిపాదనలు తయారు చేపిస్తామని తెలిపారు.

అంతకుముందు ఆలయ అభివృద్ధికి ఇంజనీరింగ్ అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదావరి ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన భక్తులు బట్టలు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్, డిపిఓ నారాయణరావు, పంచాయతీరాజ్ ఈ ఈ దిలీప్, ఆలయ కార్యనిర్వహణ అధికారి మారుతి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, డిటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సిఐని ఉద్యోగం నుంచి తొలగించాలి: డివైఎఫ్ఐ

హనుమకొండ, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన సిఐ రవికుమార్ పై విచారణ చేసి, ఉద్యోగం నుంచి తొలగించాలని డివైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ జిల్లా నాయకురాలు సి,హెచ్. శిరీష డిమాండ్ చేశారు.

సభ్య సమాజం తలదించుకునే విధంగా రక్షక బటులే రాక్షసులుగా వ్యవహరించడం, సిగ్గుచేటని, సమాజంలో మహిళలు, విద్యార్థినిలు, యువతులపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు, దాడులను అరికట్టాల్సిన పోలీసులే, లైంగిక దాడులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న పోలీస్ అధికారులే ఇలాంటి చర్యలకు పాల్పడుతుంటే, ఇంకా మహిళలకు రక్షణ ఏదని, మహిళలు ఎక్కడ చెబితే న్యాయం జరుగుతది అని ఆశిస్తున్నారో, అక్కడే అన్యాయానికి గురవుతున్నారని, రోజురోజుకు సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, చాలాచోట్ల మహిళల పట్ల రాక్షసుల్లాగా వ్యవహరిస్తున్నారని, మహిళలపై అత్యాచారాలు దాడులకు పాల్పడుతున్న వారిని శిక్షించాల్సిన పోలీసులే, లైంగిక వేధింపులకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అని, మహిళలు, యువతుల పై వేధింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు.

# కేయు వైస్ ఛాన్సెలర్ ప్రొ. కె.ప్రతాపరెడ్డికి సన్మానం




హనుమకొండ కేయు, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): ఇటీవల నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డిని ప్రభుత్వ పాలనా మరియు మానవ వనరుల నిర్వహణ విభాగధిపతి ప్రొఫెసర్ పెద్దమళ్ళ శ్రీనివాసరావు అద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డా. ఆకుతోట శ్రీనివాసులు, డా.చీకటి శ్రీను విభాగం పరిశోధకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఐక్యరాజ్యసమితి జెండా ప్రదర్శన



ములుగు జిల్లా, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా, 2002 ఐక్య రాజ్యసమితి రోజున కలెక్టరేట్ లో ఐక్యరాజ్యసమితి జెండా ప్రదర్శన జరిగింది. గురువారం ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా, 2002 ఐక్య రాజ్యసమితి రోజున కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఐక్యరాజ్యసమితి జెండా ప్రదర్శన చేయనైనదని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తేదీని ఐక్యరాజ్యసమితి దినోత్సవంగా పాటిస్తు, ఈ రోజున జాతీయ జెండాను క్రమం తప్పకుండా ఎగురవేసే అన్ని భవనాలపై భారత జాతీయ జెండాతో పాటు ఐక్యరాజ్యసమితి జెండాను ఎగురవేయాలనీ సూచించినదని ఆయన ఆ ప్రకటన లో తెలిపారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

కరీంనగర్: విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్లో గ్రంథాలయం ప్రారంభించిన అనంతరం బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో క్రీడాకారులకు కొరత ఉందని. చదువుతోపాటు ఆటల్లో రాణిస్తే సమాజంలో గుర్తింపు, గౌరవం, ఉన్నత ఉద్యోగాలు దక్కుతాయన్నారు. కష్టాన్ని నమ్ముకుని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. క్రీడా పాఠశాల విద్యార్థులకు ప్రతివారం తప్పనిసరిగా ఒక సందేశంత్మక సినిమా చూపించాలని అధికారులకు సూచించారు..త్వరలో క్రీడా పరికరాలు, దుస్తులు అందిస్తామన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. తక్కువ సమయంలో సమాజంలో గౌరవం సంపాదించాలంటే క్రీడలను ఎంచుకోవడమే మార్గం అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, పాఠశాల హెచ్ఎం లీలా ప్రసాద్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# జానీ మాస్టర్‌కు బెయిల్




హైదరాబాద్: అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

గత రెండు వారాలుగా ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఆయనపై మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.

# ఆరోగ్య కార్యక్రమాల సూచికలను 100శాంతం ఫలితాలు చేయాలి

వరంగల్ జిల్లా, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. అదేవిధంగా సిబ్బందితో సమావేశమై అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దీనికిగాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుల ఇంటిని క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేయాలని తెలిపినారు. వ్యాధిగ్రస్తుని ఇంటి ప్రాంతం పరిధిలో చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్ మరియు పైరిత్రం స్ప్రేను పరిశీలించాలన్నారు. సాయంత్రం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వర పిడుతుల నుండి రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మరియు కాచి చల్లార్చిన వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినకుండా తాజాగా



చేసుకున్న వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహార పదార్థాలను సేవించాలని తద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. మాతా శిశు కార్యక్రమాలను 100శాంతం సేవలందించాలని కోరినారు మరియు సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ప్రశాంతి డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండా మురళీధర్ రావు జన్మదిన సందర్భంగా వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణి

హనుమకొండ, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లాలోని తూర్పు దేవాదాయ ధర్మాదాయ అడవులు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్ పర్యవేక్షణలో తూర్పు నియోజకవర్గంలో ని ఖమ్మం హైవే రోడ్డు గవిచర్ల క్రాస్ రోడ్ వద్ద కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రాజకుమార్ వీధి వ్యాపారం చేసుకొనే వ్యాపారస్తులు కూరగాయలు పండ్లు పాన్ షాప్ హోటల్ చికెన్ సెంటర్లలో పనిచేసేవారికి చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వారికి ఖమ్మం రోడ్డు గవిచర్ల క్రాస్ రోడ్ వద్ద వీధి వ్యాపారస్తులకు పండ్ల బండి నిర్వహించే వారికి గొడుగు కోడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



కొండమీది రాజన్ బాబు బండి రాజ్ కుమార్ రాజు క్రాంతి వంశీ సందీప్ సురేష్ క్రాంతి వెంకటేష్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఛాతి ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కలెక్టర్





హనుమకొండ జిల్లా, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): హనుమకొండ కేయూ క్రాస్ రోడ్డు సమీపంలోని ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల అసుపత్రిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి విభాగంతో పాటు మేల్, ఫిమేల్ వార్డులు, ఆర్ఐసీయూ, బ్రాంకోస్కోపీ రూమ్,సెమినార్ హాల్ ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించి అందిస్తున్న వైద్య సేవలు, కావాల్సిన సదుపాయాలను గురించి ఎమ్మెల్యే, కలెక్టర్ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనానికి పునరుద్ధరణ చర్యలు, ఇతర మరమ్మతు పనులు చేయించాలని, పలు సదుపాయాలు కల్పించాలని వైద్యులు సిబ్బంది కోరగా ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు పంపించాలని ఎమ్మెల్యే, కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని లలితాదేవి, రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పత్తిని మార్కెట్ తెచ్చి మద్దతు ధర పొందాలి

**– జేడియం శ్రీనివాస్**

**– జమ్మికుంటలో సీసీఐ కొనుగోలు ప్రారంభం**

జమ్మికుంట: రైతులు అరుగాలం శ్రమించి పండించిన పత్తిని ఆరబెట్టి సిసిఐ నిబంధనల ప్రకారం మార్కెట్ లో విక్రయించి ,ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రైతులకు సూచించారు. బుధవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్ళు ప్రారంభించారు.

ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడారు. సిసిఐ సంస్థకు పత్తిని విక్రయించాలనుకునే రైతులు తమ ఇంటి వద్దనే పత్తిలో నీళ్ళు చల్లకుండా, పత్తిని శుభ్రపరిచి, తేమ శాతం 8 నుండి 12 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఉన్న పత్తికి క్వింటాల్ ధర 7,521 రూపాయల నుండి 7, 221. 16 మద్దతు ధర ఉంటుందన్నారు. పత్తిని సిసిఐకి విక్రయించడానికి తీసుకువచ్చే రైతులు తమ వెంట రైతుకు సంబందించిన ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ తో అనుసంధానం చేసుకున్న పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ తో



అనుసంధానం చేసుకున్న మీ ఫోన్ కు వోటిపి వచ్చే సెల్ తప్పకుండ వెంట ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిడియం పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, హుజురాబాద్ ఆర్ డి ఓ రమేష్ బాబు, సిసిఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎస్ రాజు, అడితిదారులు, ఖరీదు దారులు, రైతులు, హమాలీ దాడ్ వాయిలు, కార్మికులు ఉన్నారు.

# బాలికపై సీఐ లైంగికదాడికి యత్నం

**– పోక్సో కేసు నమోదు**

ఎన్జీవోస్ కాలనీ: బాలికపై లైంగికదాడికి యత్నించిన సీఐపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టు కాజీపేట అడ్మిన్ ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా వడ్డేపల్లిలోని పీజీఆర్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న సీఐ రవికుమార్.. ఆదిలాబాద్ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేస్తున్నారు. సెలవులపై హనుమకొండకు వచ్చాడు. బుధవారం



స్థానికంగా నివాసం ఉండే బాలికను లైంగిక వేధింపులకు గురిచేస్తూ లైంగికదాడికి యత్నించగా.. తప్పించుకుని తల్లిదండ్రులకు చెప్పింది. బాధితురాలి తల్లిదండ్రులు కాజీపేట పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేశారు. అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సీఐ రవికుమార్ గతంలో మామునూర్, మడికొండ పోలీస్ స్టేషన్‌ల్లో విధులు నిర్వర్తించారు.

# నూతన జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా భానోత్ రవిచందర్



## మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసిన రవిచందర్

ములుగు, అక్టోబర్ 24 (తీన్మార్ న్యూస్): జిల్లా గ్రంథాలయం పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.నకు మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించి పూల మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి విద్యుత్ అంబులెన్స్ లు

హైదరాబాద్: దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ వినూత్న ఆలోచన చేసింది. హైదరాబాద్ నగరంలో విద్యుత్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇలాంటి విధానం దేశంలో ఎక్కడా లేదని.. విద్యుత్ సంస్థ అధికారులు వెల్లడించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా.. ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు.. అంబులెన్స్ తరహాలో ప్రత్యేక విద్యుత్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయి.ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 57 సబ్ డివిజన్‌లకు 57 విద్యుత్ అంబులెన్స్‌లను కేటాయించారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఈ వాహనాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు.ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది.. అవసరమైన మెటీరియల్‌తో 24 గంటల పాటు సిద్ధంగా ఉంటారు. ప్రతి వాహనంలో థర్మో విజన్ కెమెరాలు, పవర్ రంపము మిషన్, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుల్స్, అవసరమైన అన్ని భద్రతా పరికరాలు, సాధనాలతో ఈ వాహనం సిద్ధంగా ఉంటుంది.ఎక్కడైనా ఏదైనా కారణంతో విద్యుత్ సరఫరా నిలిచిపోతే సిబ్బంది వెంటనే వచ్చి సమస్య పరిష్కరించేలా.. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ అంబులెన్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈ ప్రత్యేక వాహనాలు ప్రారంభించామని.. భట్టి విక్రమార్క వెల్లడించారు. విద్యుత్ ప్రమాదం జరిగినా, సరఫరా నిలిచిపోయినా వినియోగదారులు 1912 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది ఈ వాహనాల్లో వస్తారని వివరించారు.

# యాదగిరిగుట్టపై ఫోటోలు, వీడియోలు నిషేధం

నల్గొండ: లంగాణలో ప్రముఖ పుణ్య క్షేత్రం యాదగిరిగుట్ట. ఈ క్షేత్రంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారు కొలువై భక్తులతో పూజలను అందుకుంటున్నారు. గత ప్రభుత్వ పాలనలో సరికొత్త హంగులతో రూపుదిద్దుకుంది ఈ యాదగిరి గుట్ట.. యదాద్రిగా పిలవబడుతోంది. అయితే ఇకపై యాదగిరిగుట్ట పైన ఫొటోలు, వీడియోలు నిషేధం విధిస్తున్నట్లు ఆలయ ఈఓ భాస్కర్ రావు ప్రకటించారు. స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రతిష్టకు? వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగే ఫొటోలు, వీడియోలు తీయడాన్ని నిషేదిస్తున్నామని వెల్లడించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు మాఢవీధుల్లో తమ కుటుంబ సభ్యులతో కలిసి ఫొటోలు దిగి జ్ఞాపకంగా భద్రపరుచుకుంటే అభ్యంతరం లేదన్నారు. అయితే వ్యక్తిగత కార్యక్రమాలకు ఆలయాన్ని ఉపయోగించుకునే చర్యలతో ఆలయ ప్రతిష్టకు భంగం కలుగ డంతోపాటు భక్తుల మనోభావాలు, విశ్వాసానికి ఆటంకం ఏర్పడుతుందని ఆయన అన్నారు.ఇలాంటి చర్యలపై దేవస్థాన సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు ఆలయ ఈవో భాస్కర్ రావు. ఇక నుంచి కొండపైన భక్తులు తీసే ఫొటోలు, వీడియోలపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని స్పష్టం చేశారు. దేవాలయ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హాస్టల్ కిటికీలో నుంచి దూకిన విద్యార్థి మృతి

హైదరాబాద్: మాదాపూర్ పరిధిలోనీ నారాయణ కాలేజ్ హాస్టల్ నుండి కిందకి దూకి మృతి చెందాడు. స్నేహితులతో కలిసి బయటకు వెల్దామని కిటికీలో నుండి కిందకు దిగేందుకు శివకుమార్ రెడ్డి (17) ప్రయత్నించాడు. ఐదవ అంతస్తు నుంచి జారిపడి విద్యార్థి మృతి చెందాడు. రైల్వే కోడూరుకు చెందిన శివ కుమార్ రెడ్డి మాదాపూర్ నారాయణ రెసిడెన్షియల్ కాలేజీ వర్మ క్యాంపస్ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మెయిన్ గేట్ కు తాళాలు వేసి ఉండడంతో కిటికీలో నుండి గ్రిల్స్ పట్టుకుని కిందకు దిగేందుకు ప్రయత్నించాడు. ఇది గమనించిన మిగతా స్నేహితులు తమ ప్రయత్నాన్ని విరమించుకుని వెనక్కి వచ్చి హాస్టల్ వార్డెన్ కు విషయం తెలిపారు. దీంతో వెంటనే ఘటనా స్థలానికి చేరిన హాస్టల్ వార్డెన్ విద్యార్థి శివకుమార్ రెడ్డిని లేపి చూడగా అతనికి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే దగ్గరలో ఉన్న మెడికవర్ ఆస్పత్రికి తరలించగా శివకుమార్ రెడ్డి అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. నారాయణ కాలేజీ నుంచి పడి విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న పలు విద్యార్థి సంఘాల నాయకులు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనలు చేస్తున్నారు.

# బాలింతలకు యోగ, ధ్యానం పై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపు

హనుమకొండ: :ఆరోగ్యవంత మైన జీవనశైలిలో భాగంగా గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు యోగ, ధ్యానాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు.వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఎన్నారై సమావేశ మందిరంలో ఆర్య జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి, హనుమకొండ నిర్వహణలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు, అంగన్వాడీ టీచర్లకు క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాల్సిన కార్యక్రమాలపై శిక్షణ శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడే యోగ, ధ్యానం ఆసనాలతోపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పౌష్టికాహారం, యోగాసనాలు, ధ్యానం, ఇతర ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన వివిధ అంశాల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు మండల స్థాయిలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మూడు పద్ధతులను గర్భిణీ స్త్రీలు పాటించడం వలన శ్రేష్టమైన సంతానం కలుగుతుందని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఆర్యజనని అధ్యక్షులు డా? అనుపమ రెడ్డి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, కటంగూరు సత్యనారాయణ రెడ్డి, గైనకాలజిస్ట్ డా? కే.స్వరూపరాణి, జనరల్ ఫిజిషియన్ డా?శివ సుబ్రహ్మణ్యం, పిల్లల డా?విజయ్ కుమార్, జిల్లా శిశు సంక్షేమాధికారి, జయంతి, ఆర్యజనని నిర్వాహకులు ఆనేటి దశరథం, శ్రీమతి భద్ర, సేవా సమితి సభ్యులు, విష్ణువర్ధన్ రెడ్డి, కేవిరావు, రాధిక, అంజనీ దేవి, లక్ష్మీదేవి, అనిత, శ్రీలక్ష్మీ, పార్వతి, శిల్ప, అంగన్‌వాడీ టీచర్లు ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 1 నుండి 30 వరకు

# అమర వీరుల వారోత్సవాలను నిర్వహించండి

## - సిపిఐ( యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు

నిజామాబాద్,(ఆర్మూర్): బూమి,భుక్తి,పీడిత ప్రజల విముక్తి ,సమాజం నిర్మాణం కోసం తమ ప్రాణాలను త్రున ప్రాయంగా పీడిత ప్రజల కోసం అర్పించిన అమర వీరుల వారోత్సవాలను దేశ వ్యాప్తంగా నిర్వహించాలని సిపిఐ ఎం ఎల్ .సిపి రెడ్డి కేంద్రకమిటి కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు ,దళారి,దోపిడీ, మనువాద ,కార్పొరేట్ రాజకీయాలతో పెనవేసుకుపోయిన నేటి పరిస్తిలో పేదవాడు తనకున్న రాజ్యాంగ బద్దంగా కల్పించిన హక్కుల ను సహితం రాజ్యం నిరాకరిస్తూ, హక్కుల కోసం పోరాడే వారిని దేశ ద్రోహులుగా ముద్రవేస్తు వారిని జైలో వేస్తున్నారు,జల్,జంగల్,జమీన్, ఇజ్జత్,పోరాట లు చేస్తున్న ఆదివాసీలను,మావోయిస్టు లుగా ముద్రవేస్తు ఆరు మాసంలోనే వెయ్యి మందికి పైగా బూటకపు ఎన్కౌంటర్,పట్టుకొని కాల్చి చంపిన ,బీజేపీ ప్రభుత్వం,తెలంగాణ లో కాంగ్రెస్,ఆంధ్రలో చంద్రబాబు ప్రభుత్వాలు కేంద్రానికి సహకరిస్తూ ప్రజా ఉద్యమాలను అణిచి వేస్తున్నారు అడివిలో ఉన్న అపారమైన ఖనిజ సంపద దోపిడీని వ్యతిరేకిస్తూ ,అడివిపై ఆదివాసీల దే పూర్తి హక్కుగా డైమండ్ చేస్తూరాజ్య హింసకు వ్యేతిరేకంగంగా విప్లవ ఐక్య ఉద్యమాల కు కల్సి ఉద్యమాలను చేపట్టాలని ఆయన పిలుపు నిచ్చారునిన్నా గడ్చిరోలి నారాయపూర్ లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ ను మా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ దీంతో పాటు ఈ ఆరునెలల కాలంలో జరిగిన అన్ని ఎన్కౌంటర్లపై సిట్టింగ్ జడ్జి తో న్యా యా విచారణ జరిపించి బూటకపు ఎన్కౌంటర్ కారణమైన పోలీసు లపై హత్య నేరం నమోదు చేసి తీవ్రంగా శిక్షించాలని పార్టీ డిమాండ్ చేసింది అనంతరం అమర వీరుల,కరపత్రాలు,ఆవిష్కరించారుఈ కార్యక్రమంలోఐఎఫ్టియు శ్రామిక స్పందన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు,మహిళా సంఘం నాయకులు సంపంగి పద్మ, పెద్దులు,సంజీవ్,తదితరాలు పాల్గొన్నారు

# 15 గంటలపాటు నరకయాతన

కరీంనగర్: తని వృత్తి కల్లు గీత.. నిత్యం కల్లు తీస్తే గానీ పూట గడవదు. రోజులాగే కల్లు గీసేందుకు ఈతచెట్టు ఎక్కాడు. అయితే కొద్దిపాటి వర్షానికి పట్టుతప్పి క్రిందపడిపోయాడు ఓ గీత కార్మికుడు. చిమ్మ చీకట్లలో సాయం అందక, చూసేవారు లేక నిస్సయాకస్థితిలో రాత్రంతా 15 గంటలపాటు నరకయాతన అనుభవించాడు. దట్టమైనా చెట్లపొదలు ఉండడం, ఎవ్వరూ చూడకపోవడంతో రాత్రంతా వనంలోనే ఉండిపోయాడు.పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామంలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఎగోలపు నర్సయ్య గౌడ్ కల్లు గీత వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారిలాగే కల్లు గీసేందుకి ఈత వనం లోకి వెళ్లాడు. కల్లు గీసేందుకు ప్రయత్నించగా ఈతచెట్టు నుండి జారి క్రింద పడ్డాడు. దీంతో అతని వెన్నెముకతో పాటుగా అవయవాలకు తీవ్రగాయాలు అయ్యాయి. చుట్టూ దట్టమైనా పొదలు ఉండడంతో నర్సయ్య గౌడ్‌ని ఎవ్వరూ చూడకపోయారు. రాత్రి సమయంలో దాదాపుగా పదిహేనుగంటలు లేవలేని స్థితిలో నిస్సహాకంగా ఉండిపోయాడు.భారీ వర్షం కురవడంతో తడుస్తూ అర్తనాదాలు చేసిన రాత్రిపూట ఎవ్వరూ పట్టించుకోలేదు. ఉదయం ఎనిమిది గంటల సమయంలో అటువైపుగా వెళ్తున్న వారు గమనించి నర్సయ్య గౌడ్ కుటుంబ సభ్యులకి సమాచారం ఇచ్చారు. దీంతో గీత కార్మికుడిని వరంగల్ ఎంజీఎం అసుపత్రికి తరలించారు. వెన్నెముక, పట్టెముకలకు బలమైన గాయాలు కావడంతో కొనఉపిరితోపోరాడుతున్నాడు నర్సయ్య గౌడ్. కాగా, ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# 29వ తేదీ వరకు కాళేశ్వరం బహిరంగ విచారణ

హైదరాబాద్: కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ మరోసారి ఓపెన్ కోర్టు నిర్వహించనుంది. ఇంకోసారి ఉన్నతాధికారులు, రిటైర్డు ఇంజినీర్లను విచారించనుంది. ఎవరెవరిని పిలవాలి అనే అంశంపై ఇప్పటికే కమిషన్ అధికారులతో చంద్రఘోష్ భేటీ అయ్యారు. ఇప్పటికే సీడీవో, కాళేశ్వరం కార్పొరేషన్, ఇరిగేషన్ తాజా మాజీ అధికారులను విచారించారు. వీరిలో కొందరిని మళ్లీ విచారించాలని డిసైడ్ అయినట్టు సమాచారం. ఈ నెలాఖరుకు బ్యూరోక్రాట్లు, ఇంజినీర్ల విచారణ పూర్తి చేయాలని అనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 29న ఓవరాల్‌గా క్రాస్ ఎగ్జామినేషన్ ఉంటుందని అంటున్నారు.బీఆర్కే భవన్‌లో కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్‌తో భేటీ అయ్యారు విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ రిపోర్ట్స్‌పై కమిషన్ దృష్టి పెట్టిన నేపథ్యంలో ఈ భేటికి ప్రాధాన్యం ఏర్పడింది. ఫైనల్ నివేదిక ఆలస్యంపై అరా తీశారు ఘోష్. భేటీ అనంతరం కొత్తకోట మాట్లాడుతూ, కాళేశ్వరం కమిషన్‌కు కావాల్సిన డాక్యుమెంట్స్ ఇస్తామని చెప్పినట్టు తెలిపారు. మళ్ళీ ఓపెన్ కోర్టు మొదలవుతోందని, రెండు సెషన్స్‌లో ఇది ఉంటుందన్నారు. ఈ నెలాఖరు వరకు ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ ఫైనల్ రిపోర్ట్ కమిషన్‌కు ఇవ్వనున్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు డొల్లతనం బయటపడి ఏడాది పూర్తి అయ్యింది. అత్యంత పెద్దదైన ఎత్తిపోతల పథకం ప్రపంచంలోనే ఒక వండర్‌గా నిలిచే ఈ ప్రాజెక్టును తన మెదడు కరిగించి నిర్మాణం చేశానని గొప్పలు చెప్పిన కేసీఆర్ మాటలు నీటిమీద రాతలని రుజువై సంవత్సరం గడిచింది. మేడిగడ్డ కూలిన ఘటనకు ఏడాది పూర్తయింది. 2023 అక్టోబర్ 21న కేసీఆర్ ప్రభుత్వ కాళేశ్వరం ప్రాజెక్ట్ మాయ, తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చింది. ప్రపంచ అద్భుత కట్టడం అంటూ లక్ష కోట్ల దాకా అప్పు చేసి నిర్మించిన ప్రాజెక్టులోని ప్రధాన బ్యారేజ్ మేడిగడ్డ కుంగిపోయింది. ఏడవ బ్లాకులో ఉన్న వంతెన నాలుగున్నర ఫీట్ల మేర కుంగిపోయి కనిపించింది. ఏం జరిగిందో తెలియని ఇంజినీర్లు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ప్రాజెక్టు నిర్మాణం చేశామని అప్పటిదాకా సినిమా చూపించిన అప్పటి ప్రభుత్వ పెద్దలు, ప్రాజెక్టుకు ఏం జరిగిందో బాహ్య ప్రపంచానికి తెలియకుండా దాచేందుకు మేడిగడ్డను నిషేధిత ప్రాంతంగా ప్రకటించారు. తమ నిర్లక్ష్యం బయటపడద్దని మావోయిస్టుల దుశ్చర్య జరిగి ఉండొచ్చు అంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు.ప్రజా పాలన పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ సర్కార్, మేడిగడ్డ బ్యారేజ్ వద్ద నిషేధాజ్ఞలను ఎత్తివేసింది. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉందో తెలంగాణ ప్రజల ముందు ఉంచింది. మంత్రుల బృందం పర్యటనతో ప్రజాప్రతినిధులకు, గత సర్కారు నిర్వాకాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించింది. అంతేకాదు, తెలంగాణలోని ప్రతి ఎకరాకు కాళేశ్వరం నీళ్లు అందించామని మైకుల ముందు ఊదరగొట్టిన బీఆర్ఎస్ పెద్దల బాగోతాన్ని రేవంత్ సర్కార్ లెక్కలతో సహా బయటపెట్టింది. లక్ష కోట్లు ఖర్చు చేసినా, 93 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించిందనే కఠోర నిజాన్ని బయటపెట్టింది. ప్రతి సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్టుపై తెచ్చిన అప్పుకు సుమారు 12 వేల కోట్ల రూపాయలు బ్యాంకులకే చెల్లించవలసిన పరిస్థితి వచ్చింది. ప్రాజెక్టు డీపీఆర్‌లు, నిర్మాణ స్థల ఎంపిక, నిర్మాణం సంస్థల ఒప్పందాలు, నాణ్యత పరీక్షల రిపోర్టులు ఇలా అన్నిట్లోనూ కేసీఆర్ సర్కార్ నిర్లక్ష్యం నిట్టనిలువునా బయటపెట్టింది.

# ముత్యాలమ్మ ఆలయం పున:ప్రతిష్ట

హైదరాబాద్: తెలంగాణ గంగా జమునా సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు ఎవరూ దేవాలయాలపై రాజకీయాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. దైవాన్ని మతాల ప్రాతిపదన విభజించవద్దని హితవు పలికారు.చారిత్రమకమైన హైదరాబాద్ నగరం మత సామరస్యతకు, సర్వమతాల సంరక్షణకు ఆలవాలంగా ఉండి, గంగా జమునా తెహజీబ్‌ను కాపాడుకుంటూ వస్తుందని తెలిపారు. సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ విగ్రహ ధ్వంసం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకున్నదని అన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే నిందితున్ని అరెస్టు చేశామని గుర్తు చేశారు. నిందితునికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ సర్కారు చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనలో కొంతమంది అల్లరి మూకలు చేరి, మత సామరస్యతకు భంగం కలిగేలా చేస్తున్నారన్నారు సురేఖ. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదని సూచించారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టిందని వివరించారు. సంఘటన జరిగిన వెంటనే అక్కడికి దేవాదాయ శాఖ అధికారులను పంపించి సమగ్ర వివరాలు సేకరించినట్టు తెలిపారు. నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. మిగతా పార్టీల మాదిరి తాము గుడులపై, ప్రజల నమ్మకాలపై రాజకీయాలు చేయదలుచుకోలేదని స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించాలని ఆదేశించినట్టు మంత్రి సురేఖ వెల్లడించారు.

# అంబర్ పేటలో దారుణ హత్య

హైదరాబాద్: అంబర్ పేట్‌లో దారుణం జరిగింది. వృద్ధ దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవిని దారుణంగా హత్య చేశారు దుండగులు. వీరి కుమార్తెలు ఇద్దరూ అమెరికాలో స్థిర పడ్డారు. దీంతో వీళ్లు ఒంటిరిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇంట్లోకి చొరబడిన దుండగులు.. వాళ్లద్దరిని దారుణంగా నరికి చంపారు. ఈ ఘటన మూడు రోజుల క్రితం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.. తాజాగా అంబర్ పేట్ సాయిబాబా నగర్‌లో హత్యకు గురైన వృద్ధ దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అంబర్ పేట్ సాయి బాబా నగరంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారు. కానీ ఇటీవల లింగారెడ్డి, ఊర్మిళా దేవిని పట్టపగలే అతి దారుణంగా చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో ప్రతి మనిషినీ.. ఈ జంట హత్య కలిచివేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే..లింగా రెడ్డికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లోని అనేక చోట్ల 10 లక్షల సీసీ కెమరాలు ఏర్పాటు చేయడం జరిగింది. బస్తీ, బస్తీకి సీసీ కెమరాలు పెట్టాం అన్నారు. అలాగే శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీపడలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తమ హయాంలో పోలీసులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి పని చెయ్యండని చెప్పామన్నారు. శాంతి భద్రతలు బాగుంటే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయని కేటీఆర్ తెలిపారు. ఇప్పటి వరకూ లింగారెడ్డి, ఊర్మిళ జంట హత్య కేసును పోలీసులు చేదించలేకపోయారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డే అంటున్నారు. హోంశాఖ మంత్రిని నియమించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నా అని.. కేటీఆర్ అన్నారు.పోలీస్‌లను తమ మీద, అశోక్ నగర్‌లో చదువుకునే పిల్లలు మీద కాంగ్రెస్ నేతలు ఉసుగొల్పడం సరికాదన్నారు. సమర్ధవం తమైన పోలీసు అధికారులు చాలా మంది ఉన్నారు. వారికి ఫ్రీడమ్ ఇవ్వండి.. పని చేయమని చెప్పండన్నారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అని ప్రజలు ఎదురు చూడవద్దన్నారు. హైదరాబాద్‌లో నివసించే ఎవరికైనా ఇబ్బంది కలిగితే తమకు చెప్పుకోవచ్చన్నారు. బీఆర్ఎస్ ప్రజలకు అండగా ఉంటుందని మీడియా ముందు కేటీఆర్ తెలియజే శారు. పని చేయని సీసీ కెమరాలను బాగు చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందన్నారు. చేతకాకపోతే చెప్పండి.. మా సొంత ఖర్చులతో అయినా చేయిస్తాం.. అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నకిలీ కోర్టు...

గాంధీనగర్: నకిలీ ఐపీఎస్, నకిలీ ఇన్ స్పెక్టర్..ఇలా పలురకాల వార్తలను మీరు వినే ఉంటారు.. కానీ, గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో ఓ వ్యక్తి న్యాయమూర్తిగా నటిస్తూ నకిలీ కోర్టును నడుపుతున్నాడు.. ఒకటి రెండేళ్లు కాదు.. ఏకంగా ఐదేళ్లుగా ఇలానే నకిలీ కోర్టును నడుపుతున్నాడు. ఆ సమయంలో కోట్లాది విలువైన వివాదాస్పద భూములకు సంబంధించిన కేసులలో ఆదేశాలు జారీ చేశాడు. కేసుల పరిష్కారానికి ఖాతాదారుల నుంచి పెద్దమొత్తంలో ఫీజులు వసూళ్లు చేసేవాడు. ఇటీవల ఇతగాడి గుట్టురట్టు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ కోర్టునే నడిపిన వ్యక్తిపేరు మోరిస్ శామ్యూల్.ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కోర్టు తరహాలోనే ఐదేళ్లుగా మోరిస్ శామ్యూల్ కోర్టును నడుపుతూ ప్రజలను మోసం చేస్తూ వచ్చాడు. నకిలీ కోర్టులో మోరిస్ ప్రజల కేసులకు సంబంధించిన వాదనలు విని.. ఆపై ట్రిబ్యునల్ అధికారిగా ఉత్తర్వులు జారీ చేసేవాడు. ఈ సమయంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు అతనితో అక్కడ నిలబడి ఉండేవారు. తద్వారా ప్రజలుసైతం ఇది నిజమైన కోర్టేనని నమ్మారు. ఈ విధంగా మోరిస్ సుమారు 11 కేసుల్లో అతనికి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేశాడు.అహ్మదాబాద్ లోని భదర్ లోని సిటీ సివిల్, సెషన్స్ కోర్టు రిజిస్ట్రార్ హార్థిక్ దేశాయ్ కారణంగా నకిలీ కోర్టు, నకిలీ న్యాయమూర్తి మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ మోసం బట్టబయలు అయింది. కరంజ్ పోలీస్ స్టేషన్ లో నిందితుడిపై కేసు నమోదు చేశారు.2019లో ప్రభుత్వ భూమికి సంబంధించి తన క్లయింట్ కు అనుకూలంగా శ్యాముల్ ఉత్తర్వులు ఇచ్చాడు. ఆ తరువాత ఆ భూమి రెవెన్యూ రికార్డుల్లో తన క్లయింట్ పేరును చేర్చాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశాడు. ఈ ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ శామ్యూల్ మరొక న్యాయవాది ద్వారా సిటీ సివిల్ కోర్టులో అప్పీల్ చేశాడు. తాను జారీ చేసిన నకిలీ ఉత్తర్వులను కూడా ఈ పిటిషన్ కు జత చేశాడు. ఆ ఉత్తర్వులు నకిలీవని కోర్టు రిజిస్ట్రారు గుర్తించడంతో శామ్యూల్ బండారం బయటపడింది. మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

# ఎంజీఎం ఆస్పత్రిలో బయోమెట్రిక్ చోరీ

వరంగల్: వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో వారం రోజుల వ్యవధిలో మూడు బైక్స్ అపహరణకు గురయ్యాయి. అంతేకాదు ఏకంగా సిబ్బంది హాజరుశాతం నమోదుచేసే బయోమెట్రిక్ యంత్రాలు చోరీకి గురైంది. ఎంజీఎం, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది హాజరు నమోదు చేసే బయోమెట్రిక్ యంత్రాలు రెండు సోమవారం సాయంత్రం మాయమయ్యాయి. రాత్రి విధులకు హాజరైన సిబ్బంది గుర్తించి భద్రతా సిబ్బంది, వైద్యాధికారులకు సమాచారం అందించారు.దీంతో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళి ఆదేశాల మేరకు ఆర్ఎంవో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఎంజీఎకు చేరుకున్న పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా అనుమానితుడిని గుర్తించి విచారణ చేపట్టారు. ఎంజీఎంలో మూడు షిప్టుల్లో ఒక్కో షిఫ్ట్‌కు సుమారు 50 మందికిపైగా సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తుంటారు. జనసంచారం ఉన్న ప్రాంతంలోనే దొంగతనం జరగడంతో భద్రతాచర్యలు పర్యవేక్షిస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు సంస్థకు కలెక్టర్ ఆదేశాల మేరకు మెమో జారీ చేయనున్నట్లు సూపరింటెండెంట్ తెలిపారు.బయోమెట్రిక్ మిషన్ల విచారణ జరుపుతున్న క్రమంలోనే ద్విచ్రవాహనాలపై దొంగల భాగోతం బయటపడింది. వారం రోజుల వ్యవధిలో మూడు బైక్స్ అపహరణకు గురయ్యాయి. పార్కింగ్ స్థలంలో కాకుండా ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో విచ్చలవిడిగా ఎక్కబడితే అక్కడ పార్కింగ్ చేసిన వాహనాలను టార్గెట్ చేశారు. రెక్కి నిర్వహించి ఆ బైక్స్ దొంగిలించారు. సీసీ కెమెరాల్లో రికార్డయిన బైక్స్ అపహరణ దృశ్యాల ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు.

# ఒక్కరోజే 70కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు..!



దేశీయ సంస్థల విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. ఒకవైపు కేంద్రం హెచ్చరికలు చేస్తున్నప్పటికీ.. తాజాగా పదుల సంఖ్యలో విమానాలకు ఈ నకిలీ బెదిరింపులు రావడం ఆందోళన రేకెత్తిస్తోంది. గురువారం ఒక్కరోజే 70కిపైగా విమానాలకు ఈ పరిస్థితి ఎదురైనట్లు సమాచారం. వాటిలో ఎయిరిండియా, విస్తారా, ఇండిగో, ఆకాశ ఎయిర్ విమానాలున్నాయి. మొత్తంగా 11 రోజుల వ్యవధిలో 250 ఫ్లైట్లకు ఈ బెదిరింపులు వచ్చాయి.

ఆకాశ ఎయిర్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. అక్టోబర్ 24న తమ సంస్థకు చెందిన కొన్ని విమానాలకు భద్రతాపరమైన అలర్ట్స్ వచ్చినట్లు తెలిపారు. ''మా అత్యవసర ప్రతిస్పందన బృందాలు వాటిని పరిశీలిస్తున్నాయి. భద్రత, నియంత్రణ సంస్థల అధికారులతో టచ్‌లో ఉన్నాం. భద్రతాపరమైన నియమావళిని పాటిస్తున్నాం" అని తెలిపారు. ఇండిగో సంస్థ సైతం ఇదే స్పందనను తెలిపింది.

వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో ఇటీవల పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. విమానయాన భద్రతే ప్రభుత్యానికి అత్యున్నత ప్రాధాన్యమన్నారు. బెదిరింపులకు పాల్పడేవారిని నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపులు మొత్తం ఉత్తుత్తి బెదిరింపులేనని తేలిందన్నారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు. విమానంలో బోర్డింగ్ అయ్యాక బెదిరింపులకు పాల్పడేవారికి ఇటువంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయి. కానీ, ఇతర ప్రాంతాల్లో ఉంటూ బెదిరింపులకు పాల్పడేవారికి కూడా వీటిని వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ''గత వారం పలు విమానాలకు బెదిరింపులు రావడంతో వేరే మార్గాలకు మళ్లించాము. ప్రతి దానిని ప్రత్యేకంగా విశ్లేషించి వేగంగా, సమర్థవంతంగా చర్యలు తీసుకొన్నాం. అవి తప్పుడు బెదిరింపులైనా.. భద్రత, సురక్షిత విషయంలో రాజీ పడటంలేదు. ప్రయాణికుల ప్రాణాలే మాకు ముఖ్యం. అదే సమయంలో ఒక్క విమానాన్నైనా దారి మళ్లించాలనో, జాప్యం చేయాలనో మేము అనుకోవడం లేదు. హెూంశాఖ, ఇతర ఏజెన్సీలతో కలిసి వీటిపై దర్యాప్తును వేగవంతం చేస్తున్నాం. రానున్న రోజుల్లో మెరుగైన పరిస్థితిని చూస్తాం" అని కేంద్ర మంత్రి చెప్పారు.

ఈ నేపథ్యంలోనే 'ఎక్స్'(ట్విటర్), మెటాతో సహా పలు సామాజిక మాధ్యమాల ప్రతినిధులతో వర్చువల్‌గా కేంద్ర ప్రభుత్వ అధికారుల భేటీ అయ్యారు. ఎక్స్ తీరు నేరాలను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందంటూ వారు మండిపడినట్లు సమాచారం. ఇటువంటి బెదిరింపులను వ్యాప్తి చేస్తుంటే వాటి కట్టడికి ఎలాంటి చర్యలు చేపట్టారో తెలియజేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

# భూ సర్వే పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎన్ హెచ్ 63 నిర్మాణం కోసం చేస్తున్న భూ సేకరణ పనులను అధికారులు సమన్వ యంతో త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. బుధవారం రోజున కోరుట్ల మండలంలోని మోహనరావు పేట్, గ్రామ సమీపంలోని, జగిత్యాల మండలంలోని తాటిపల్లి,శివారులో జాతీయ రహదారుల అథారిటీ అధికారులు చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు..పెండింగ్లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న భూమి, ఇండ్లు, కట్టడాలు, బోర్లు, పైపులైన్లు, ఇతర నిర్మాణాలను పరిశీలించి, వాటికి చెల్లించాల్సిన నష్ట పరిహారం అంచన విలువలను ఆయాశాఖల అధికారులు సమన్వయంతో కలిసి పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన సర్వేలో భూములు కోల్పోతున్న వారు తెలిపిన అభ్యంతరాలను పరిగణంలోకి తీసుకొని భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులకు అనుసరించాల్సిన విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్త, కర్మ, క్రియ అంతా దీపాదాస్ మున్షీయే

హైదరాబాద్: దీపాదాస్ మున్షీ హైదరాబాద్‌లో ఓ విలాసవంతమైన భవనాన్ని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. నెలకు దాదాపు ఐదారు లక్షల వరకు రెంట్ చెల్లిస్తూ ఉన్నారు. అయితే.. ఈ ఇంటి వద్ద ఎప్పుడూ చూసినా లాబీయింగ్ చేస్తున్న వారి సంఖ్యనే ఎక్కువగా కనిపిస్తోంది. ఈ జాబితాలో కొంత మంది అధికారులు కూడా ఉంటున్నారు. దాంతో ఆశావహుల నుంచి రెక్వెస్ట్‌లు పొందుతున్న మున్షీ.. వాటిని పార్టీ వ్యవహారాల్లోకి, ప్రభుత్వ వ్యవహారాల్లోకి తీసుకొస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

: తెలంగాణలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏఐసీసీ నేత దీపాదాస్ మున్షీ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా నియామకం అయ్యారు. ఆమె నియామకం నుంచి పార్టీలో ఆమె వైఖరిపై నిత్యం చర్చ నడుస్తూనే ఉంది. ఆమె ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి ఆమె వ్యవహార శైలి పార్టీలో కలకలం రేపుతూనే ఉంది. పార్టీ అధికారంలోకి వచ్చాక అటు పార్టీ వ్యవహారాల్లోనూ.. ఇటు ప్రభుత్వ వ్యవహారాల్లోనూ ఆమె తలదూర్చుతున్నట్లుగా పార్టీలో టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఈ వ్యవహార శైలిపై అధిష్టానానికి సైతం ఫిర్యాదులు వెళ్లాయి. పలువురు రాష్ట్ర నేతలు ఏఐసీసీ పెద్దలను కలిసి ఆమె వల్ల ఇక్కడ జరుగుతున్న పరిణామాలను వివరించారు. ఇన్చార్జి అంటే తన ఊళ్లో తాను ఉంటూ.. ఇన్చార్జి బాధ్యతలు ఎక్కడైతే అప్పగించారో అక్కడి వ్యవహారాలను చక్కబెట్టాలి. సమయం దొరికినప్పుడల్లా అక్కడి వెళ్లి సందర్శిస్తూ ఉండాలి. కానీ.. మున్షీ వ్యవహారం మాత్రం అందుకు భిన్నంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా ఎంపికైనప్పటి నుంచి ఆమె తెలంగాణలోనే ఉండిపోతున్నారు. ఇక్కడే ఉండి అన్నింటా చేతులు పెడుతున్నారని టాక్ నడుస్తోంది. ప్రభుత్వంలో ప్రభుత్వ పెద్దలు, పార్టీలో పార్టీ పెద్దలతో సమాంతరంగా పాలన చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే.. ఆమె కిరాయికి తీసుకున్న ఇంటి వద్ద ఆ హడావుడి చూస్తుంటే ఇదంతా అర్థం కాక మానదు. రోజూ అక్కడ కనిపించే సందడి అంతాఇంతా కాదు. ఇటు.. పార్టీ కార్యకర్తలు, అటు ప్రభుత్వంలోని కొందరు పెద్దలు నిత్యం ఆమెను దర్శించుకుంటున్నారు. దీపాదాస్ మున్షీ హైదరాబాద్‌లో ఓ విలాసవంతమైన భవనాన్ని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. నెలకు దాదాపు ఐదారు లక్షల వరకు రెంట్ చెల్లిస్తూ ఉన్నారు. అయితే.. ఈ ఇంటి వద్ద ఎప్పుడూ చూసినా లాబీయింగ్ చేస్తున్న వారి సంఖ్యనే ఎక్కువగా కనిపిస్తోంది. ఈ జాబితాలో కొంత మంది అధికారులు కూడా ఉంటున్నారు. దాంతో ఆశావహుల నుంచి రెక్వెస్ట్‌లు పొందుతున్న మున్షీ.. వాటిని పార్టీ వ్యవహారాల్లోకి, ప్రభుత్వ వ్యవహారాల్లోకి తీసుకొస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్నికొన్ని అంశాలపై నేరుగా ఆదేశాలు ఇస్తున్నట్లుగానూ తెలుస్తోంది. అయితే.. ఈమె వ్యవహారం రోజురోజుకూ అంతకంతకూ పెరుగుతుండడంతో ప్రభుత్వ వర్గాల్లో తీవ్ర అసహనం కనిపిస్తున్నట్లు సెక్రటేరియట్ వర్గాల్లోనూ టాక్ నడుస్తోంది. ఒకవేళ ఎవరైనా ఆమె వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నిద్దామనుకుంటే ఎక్కడ తమపై అధిష్టానానికి నెగెటివ్‌గా రిపోర్టు పంపిస్తుందోనని భయపడుతున్నారు. మరికొందరేమో నేరుగా ఢిల్లీ వెళ్లి ఫిర్యాదులు చేసినట్లుగా తెలుస్తోంది. అటు అధిష్టానం కూడా ఆమె వ్యవహారంపై అసంతృప్తితో ఉండడంతో ఆ మధ్య తొలగిస్తారన్న ప్రచారం కూడా జరిగింది. కానీ.. అధిష్టానం వద్దకు వెళ్లి ఆమె స్పెషల్ రెక్వెస్ట్ చేశారని వినిపించింది. ఇంకొన్నాళ్ల పాటు తెలంగాణలోనే ఉంటానంటూ ఏఐసీసీ పెద్దలను కలిసి విజ్ఞప్తి చేశారంట. అందుకే.. అధిష్టానం కూడా వెనక్కి తగ్గిందని టాక్. అయితే.. రాష్ట్ర నేతలు మాత్రం ఆమెను తప్పించాలంటూ ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. ఈ విషయంలో అధిష్టానం నుంచి ఏ సమయంలోనైనా ఎలాంటి నిర్ణయం వచ్చినా రావొచ్చని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

# పత్తి కొనుగోళ్లపై ఆరా తీసిన కలెక్టర్

నల్గొండ: పత్తి రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 7521 /- కన్నా తక్కువగా అమ్ముకోవాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, చౌడంపల్లి లో ఉన్న వరలక్ష్మి కాటన్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి పత్తి కొనుగోళ్లపై ఆరా తీశారు .ఇప్పటివరకు కాటన్ మిల్ కు వచ్చిన పత్తి, ప్రస్తుతం మిల్లులో ఉన్న పత్తి, తేమశాతం తనిఖీ చేశారు. మిల్లుకు పత్తి తెచ్చిన రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం భారత పత్తి సంస్థ ద్వారా ప్రకటించిన కనీస మద్దతు ధర 7521 /- వచ్చే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ, మార్కెటింగ్ ,సీసీఐ, అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రైతులు సుమారు అయిదారు నెలలు కష్టపడి పత్తి పంటను పండిస్తారని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను పొందేందుకు పత్తి రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. నల్గొండ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 22 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ,రైతులు తేమ ఎక్కువగా లేకుండా పత్తిని ఆరబెట్టి తేమశాతం 12 కు మించకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. అలాగే పత్తి నాణ్యత తో ఉండాలని, రంగు మారకుండా, వర్షానికి తడవకుండా చూడాలని, పత్తిని రైతులు లూజుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు .12 శాతానికి మించి తేమ ఉన్నట్లయితే మద్దతు ధర రాదని, అందువలన రైతులు పత్తిని పొలం నుంచి తెంపిన తర్వాత నేరుగా కాటన్ మిల్లులకు తీసుకురాకుండా ఆరబెట్టి తీసుకురావాలని చెప్పారు. ఈ విషయంపై మార్కెటింగ్ ,వ్యవసాయ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు . ప్రస్తుతం వర్షాలు ఉన్నందున పత్తిని ఆరపెట్టడం ఇబ్బంది అనిపించినప్పటికీ, ఈనెల 26 వరకే వర్షాలు ఉన్నాయని, ఆ తర్వాత లేవని అందువల్ల పత్తిని ఆరబెట్టి తీసుకురావాల్సిందిగా ఆయన సూచించారు .ఈ విషయంపై సంబంధిత శాఖల అధికారులు పత్తి రైతులకు మీడియా ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని , పత్తి రైతులు మద్దతు ధర పొందేందుకు పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై ఒకటికి రెండుసార్లు తెలియజేయాలని చెప్పారు. ఏనుగులదోనికి చెందిన రైతు ధనుంజయ్ తాను 20 క్వింటాళ్ల పత్తిని తీసుకురావడం జరిగిందని, ప్రతిరోజు వర్షం కురుస్తున్నందున తేమ ఎక్కువగా ఉన్నందున పత్తిని ఆరబెట్టేందుకు అవకాశం లేనందున కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మార్కెటింగ్, వ్యవసాయ, సీసీఐ, రెవెన్యూ అధికారులందరూ రైతులకు మద్దతు ధర వచ్చేందుకే పని చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చౌడంపల్లిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ ఉన్న ధాన్యం రాశులను పరిశీలించడమే కాకుండా, తేమశాతాన్ని తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఎప్పుడొచ్చారని ?ఎన్ని క్వింటాళ్ళు తెచ్చారని ?అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26 వరకు వర్షాలు ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు లేనప్పుడు వరి ధాన్యాన్ని ఆరబెట్టి వెంటనే అమ్మాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి సరఫరా చేసిన గన్ని బ్యాగులు, తూకం కొలిచే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, లారీలు తదితర వివరాలన్నీ ఆరా తీశారు .వర్షానికి ధాన్యం తడవకుండా ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం కొనుగోలుకు వచ్చిన కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ సిపిఓ కృష్ణారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, వరలక్ష్మి కాటన్ మిల్లు యాజమానులు శ్రీధర్ రెడ్డి, కల్పన,ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు

# 23 లక్షల పూర్తి..., ఏడు లక్షలు ఎలా...

హైదరాబాద్: తెలంగాణ బీజేపీ నేతలకు మెంబర్‌షిప్ డ్రైవ్ భయం పట్టుకుందా..? మెంబర్‌షిప్ టార్గెట్ రీచ్ కాకుంటే తమ పోస్టులకు ఎసరు వచ్చే ప్రమాదం ఉందని నేతలు ఆందోళన చెందుతున్నారా? సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ అభయ్ పాటిల్ పెట్టిన టార్గెట్ కాషాయ నేతల్ని టెన్షన్ పెడుతుందా? బీజేపీ దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదును చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణలో 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని టార్గెట్ పెట్టింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలవడంతో పాటు, దాదాపు 37 లక్షల పైచిలుకు ఓట్లను సాధించి జోష్ మీదున్న రాష్ట్ర బీజేపీకి అధిష్టానం ఈ టార్గెట్ అప్పజెప్పింది. లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్లను చూసి బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణకు భారీ స్థాయిలో టార్గెట్ ఫిక్స్ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్ట్ర బీజేపీలో అనుకున్న స్థాయిలో ఎలాంటి యాక్టివిటీస్ లేకపోవడంతో హైకమాండ్ ఇచ్చిన టార్గెట్ ను రీచ్ అవ్వడం రాష్ట్ర నాయకత్వానికి సవాలుగా మారింది. బీజేపీ రాష్ట్ర నాయకత్వం మొదట్లో మెంబర్ షిప్ డ్రైవ్ ను ఉత్సాహంగానే ప్రారంభించింది. కానీ అనుకున్న స్థాయిలో మద్దతు లభించడం లేదనే చర్చ జరుగుతుంది. నేతల నుంచి పూర్తి స్థాయిలో సహకారం లేకపోవడంతో నేటికీ దాదాపు 23 లక్షల సభ్యత్వాలు మాత్రమే చేయించగలిగారు. తెలంగాణలో బీజేపీ చేపట్టిన సబ్యత్వ నమోదు డ్రైవ్ ద్వారా మొత్తం 25 లక్షల సభ్యత్వాలు నమోదైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత నెల 8న నుంచి ఈ మెంబర్‌షిప్ ప్రక్రియ ప్రారంభమైంది. వాస్తవానికి ఈ డ్రైవ్ ను సెప్టెంబర్ 2 నుంచే ప్రారంభించాలని పార్టీ భావించినా భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసింది. గత నెల 8న కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి దాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 23 లక్షల వరకు సభ్యత్వాలు నమోదవ్వగా అందులో 16 లక్షలు నేరుగా మరో 7 లక్షలకు పైగా సభ్యత్వాలు మిస్డ్ కాల్ ద్వారా వచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. సభ్యత్వ నమోదుకు కమలం పార్టీ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రభారీల పేరుతో ఇన్చార్జులను నియమించింది. అయినా సకాలంలో సగం లక్ష్యాన్ని కూడా రీచ్ కాకపోవడంతో అధిష్టానం గడువు పొడిగించింది. ఇప్పుడా గడువు కూడా నాలుగు రోజుల్లో ముగియనుంది. కాని సగం సభ్యత్వాలు కూడా కంప్లీట్ అవ్వకపోవడంపై పార్టీ హైకమాండ్ ఆగ్రహంగా ఉందంటున్నారు. తెలంగాణలో పర్యటించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. సభ్యత్వ నమోదు కంప్లీట్ అవ్వకపోవడంపై అసహనం వ్యక్తంచేశారు. మరో 15 రోజులు డెడ్ లైన్ విధించి వెళ్లారు. 15 రోజుల తర్వాత మరోసారి రివ్యూ నిర్వహిస్తానని, అప్పటి వరకు కంప్లీట్ అవ్వాలని స్పష్టంచేశారు. ఆ డెడ్ లైన్ ముగిసినా దాదాపు 20 లక్షల సభ్యత్వాలే చేయడంపై హైకమాండ్ సీరియస్‌గా ఉన్నట్టుగా తెలుస్తోంది. దీంతో ఈ గడువును మరోసారి పొడిగించారు. ఈనెల 24 వరకు కంప్లీట్ చేయాలని ఆదేశించారు. అంటే మరో 3 రోజులు మాత్రమే మిగులుంది. ఇంత తక్కువ సమయంలో ఇంకా 30 లక్షల సభ్యత్వాలు చేయడం సాధ్యమేనా..? అనే సందేహాలు పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి. ఆ క్రమంలో తొలుత నిమమించిన ఇన్చార్జులకు అదనంగా తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పార్టీలో కీలక నేతలకు మెంబర్‌షిప్ బాధ్యతలు అప్పగించారు. కానీ అందులో కొందరు ఇన్చార్జులు పట్టించుకోక పోవడం, పట్టించుకున్నా రాష్ట్ర నాయకత్వం వారి మాట వినకపోవడం, నేతల మధ్య సమన్వయ లోపాలు, రోజు ఏదోక పంచాయితీతో రచ్చచేయడం వంటి అంశాలు సభ్యత్వ నమోదుకు అడ్డంకులయ్యాయని తెలుస్తోంది. అందుకే వారిని తొలగించి కొత్త సమన్వయను తెచ్చిపెట్టుకోవడం కన్న పాత కమిటీని అలాగే కొనసాగించి అదనంగా కీలక నేతలకు సభ్యత్వ నమోదుపై సమీక్షలు చేపట్టాలని ఆయ జిల్లాల బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఇన్చార్జులను అసంతృప్తికి గురిచేస్తే పార్టీకి డ్యామేజ్ అవుతుందన్న ఉద్దేశ్యంతో సభ్యత్వ నమోదుపై రివ్యూ బాధ్యతలు ఇతరులకు కేటాయించారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. బీజేపీ జాతీయ నాయకత్వం ఇచ్చిన టార్గెట్ ను రీచ్ అయ్యేందుకు స్టేట్ నాయకత్వం చేస్తున్న కసరత్తు ఫలిస్తుందా.? అంతర్గత కుమ్ములాటలతో సభ్యత్వ నమోదులో విఫలమవుతారా? ప్రభారీలుగా పిలుచుకునే ఇన్చార్జులతో పాటు అదనంగా సభ్యత్వ నమోదు సమీక్షల పేరిట జిల్లాల బాధ్యతలు అప్పగించిన నేతలు రోజుల వ్యవధిలో 30 లక్షల టార్గెట్ ను రీచ్ అవుతారా..? లేదా..? అనేది అటుంచుతే సభ్యత్వ నమోదు ఇంచార్జీగా వున్న అభయ్ పాటిల్ మాత్రం రాష్ట్ర నేతల తీరుపై గుర్రుగా వున్నారంటున్నారు. ఇప్పటికే ఆయన పలుమార్లు నేతలకు సభ్యత్వ నమోదుపై సీరియస్ గా సూచనలు చేసి వున్నారు. మరి రాష్ట్ర నేతలు తమ ఇచ్చిన భాధ్యతలను సక్రమంగా నిర్వహించి, టార్గెట్ రీచ్ అయ్యి అభయ్ పాటిల్ దగ్గర మార్కులు కొట్టేస్తారా ? లేక ఆయన ఆగ్రహానికి గురవుతారా? అనేది చూడాలి

# తప్పుడు స్పౌజ్ కేసులు...12 మంది హెడ్మాస్టార్లు సస్పెండ్

హైదరాబాద్: తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 12 మంది హెచ్‌ఎంలను సస్పెండ్ చేస్తూ.. ఆదేశాలు ఇచ్చింది. ఈ వ్యవహారం ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది. 12 మందిని సస్పెండ్ చేయడంపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణలో గతేడాది సెప్టెంబరులో ఉపాధ్యాయుల బదిలీల జరిగాయి. టీచర్ల ట్రాన్స్‌ఫర్ సమయంలో.. స్పౌజ్ పాయింట్లను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఏకంగా 12 మంది ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ.. ఆదేశాలు జారీ చేసింది. ఈ 12 మందిలో ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 10 మంది హెచ్‌ఎంలు ఉన్నారు. జనగామ జిల్లా, వనపర్తి జిల్లాలో ఒక్కో హెచ్‌ఎంను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. 12 మంది ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ.. హైదరాబాద్ ఆర్జేడీ విజయలక్ష్మి ఆదేశాలు ఇచ్చారు. అయితే.. ఈ వ్యవహారంపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. బదిలీలు జరిగిన ఏడాది తర్వాత సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నాయి. సస్పెన్షన్ ఆదేశాలపై పునరాలోచించాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనల ప్రకారం.. బదిలీ సందర్భంగా భర్త లేదా భార్య తన స్పౌజ్ పనిచేసే పాఠశాలలకు దగ్గరగా ఆప్షన్ ఇచ్చుకోవాలి. ఈ విషయంలో కొందరు స్పౌజ్ పాయింట్లను దుర్వినియోగం చేశారని ఆరోపణలు వచ్చాయి. మహబూబ్‌నగర్‌లో ఒకరు తన స్పౌజ్ పనిచేసే పాఠశాలకు ఫస్ట్ ఆప్షన్ ఇవ్వకుండా నాలుగో ఆప్షన్ ఇచ్చుకున్నారు. అయినా.. తన స్పౌజ్ పనిచేసే పాఠశాలకే బదిలీ అయ్యారు. ఫస్ట్ ఆప్షన్ ఇవ్వకుండా.. ఫోర్త్ ఆప్షన్ ఎందుకు ఇచ్చుకున్నారని సస్పెండ్ చేశారు. గతేడాదిలోనే ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియను చేపట్టారు. పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు కసరత్తు చేశారు. అయితే ప్రమోషన్లకు టెట్‌లో ఉత్తీర్ణత తప్పనిసరని హైకోర్టు తీర్పునివ్వటంతో.. ప్రక్రియకు బ్రేకులు పడినట్లు అయింది. చాలా మంది టీచర్లకు టెట్ లేకపోవటంతో చాలా మంది గందరగోళానికి గురయ్యారు. మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన జీవో 317తో ఇతర జిల్లాల నుంచి టీచర్లు రావటంతో తమ సీనియార్టీ దెబ్బతిని నష్టపోతున్నామని రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు టీచర్లు హైకోర్టును ఆశ్రయించారు. వీటికితోడు పలు అంశాలపై గందరగోళం నెలకొనటంతో ఈ ప్రక్రియ ఆగిపోయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పాటు ఎన్నికల కోడ్ రావటంతో ముందుకు కదల్లేదు. తీరా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ అయిపోయాక.. విద్యాశాఖ తాజాగా సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది

# నాలుగు కేసుల్లో 7.058 కేజీల గంజాయి పట్టవేత..

## ఆరుగురి అరెస్టు.. ఇద్దరు కీలక వ్యక్తుల అరెస్టు



హైదరాబాద్: హైదరాబాద్లో నాలుగు కేసుల్లో 7.058 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంలతో పాటు ఆరుగురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు కీలక వ్యక్తులను అరెస్టు చేశారు. మరో కేసులో తొమ్మిది గ్రాముల ఎండిఎంఎ డ్రగ్సున్స్వాధీనం చేసుకున్నారు. కేకేనగర్, బండ్లగూడ ప్రాంతంలో 1.500 కేజీల గంజాయిని, గుడి మల్కాపూర నల్ల పోచమ్మ గుడి ప్రాంతంలో 1.308 కేజీలు, దూ ల్పేట్లో 1.4 కేజీల గంజాయిని, చందానగర్లో 2.850కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ టీమ్లు పట్టుకున్నారు. గంజాయితోపాటు నాలుగు సెల్ ఫోన్లు , మూడు బైకులను స్వాధీనంచేసుకున్నారు. అరెస్టు కాబడిన వారిలో భరత్సింగ్, గీతాబాయ్, క్రాంతి, నిరంజన్లతో పాటు కీలక నిందితుల్లో దూల్పేట్కు చెందిన గంజాయి డాన్ శీలాబాయ్, ఒరిస్సాకు చెందిన సుబాష్లు ఉన్నారు. తొమ్మిది గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ పట్టివేత.. బెంగూళూరు నుంచి బ స్సుల్లో డ్రగ్సున్ తీసుకొని వచ్చిన ముందస్తుగా డ్రగ్సున్ బుక్ చేసుకున్నవారికి ఇచ్చి తిరిగి వెలుతున్న అజయ్ కుమార్ను ఎస్ టి ఎఫ్ సీఐ శిరిష బృందం లక్డికాపూల్ బస్టాప్రాంతంలో పట్టుకున్నారు. వృత్తి రీత్యా అజయ్ కుమార్ వెల్డర్ పని చేసుకుంటాడు. బెంగూళూరు డ్రగ్స్ సప్లయర్స్ పలానా వ్యక్తికి డ్రగ్స్ ఇచ్చి రమ్మంటే వచ్చి డ్రగ్స్ ను బెంగుళూరు నుంచి హైదరాబాద్కు తీసుకువచ్చిఇస్తాడు. డ్రగ్ సరఫరా చేసినందుకు కొంత సొమ్ము చెల్లిస్తారు. ఈ అదనపు ఆదాయనికి ఆశపడిన అజయ్ బుధవారం ఎక్సైజ్ పోలీస్లకు పట్టుబ డ్డారు. మొత్తంగా పట్టుబ డిన గంజాయి, డ్రగ్స్ విలువ రూ. 3.83లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.

గంజాయి పట్టుకున్న టీమ్లను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్రెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ అసిస్టేంట్ కమిషనర్లు ఆర్. కిషన్, అనిల్కుమార్రెడ్డి, ఎస్టీఎఫ్ టీమ్ లీడర్ అపరేషన్ దూల్పేట్ ఇంచార్జి నంద్యాల అంజి రెడ్డి అభినందించారు.

# నిషేధిత జాబితాలోకి ఎల్ ఆర్ఎస్ దరఖాస్తులు...

హైదరాబాద్: అవి హెచ్ఎండీఏ పరిధిలో లేఅవుట్లు.. ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకుంటే.. నిషేధిత జాబితాలోకి.. ఇందులో మీ ప్లాట్లు ఏమైనా ఉన్నాయో చూసుకోండి.. హైదరాబాదులోని రియాల్టీ రంగం తీవ్ర ఒక ఒత్తిడి ఎదుర్కొంటోంది. ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తీసుకురావడంతో చెరువులను ఆక్రమించి నిర్మించిన భవనాలు నేలకూలుతున్నాయి. అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లు రద్దవుతున్నాయి. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలు నేలమట్టమవుతున్నాయి. హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో వందలాది పంచాయతీలు ఉన్నాయి. వాటి పరిధిలో చాలావరకు లేఅవుట్లు ఉన్నాయి. అయితే వాటిని బ్లాక్ లిస్ట్ లో పెట్టారని వార్తలు వస్తున్నాయి. దీనిపై హైదరాబాద్ నగర వ్యాప్తంగా విస్తృతంగా చర్చ నడుస్తోంది. దీంతో లే అవుట్లు వేసిన యజమానులు.. వాటిని కొనుగోలు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు.. హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ ఏర్పడక ముందే హైదరాబాద్ నగర్ శివారులోని చాలా పంచాయతీలలో లేఅవుట్లు వేశారు. ఇందులో బాలాపూర్, కమ్మగూడ, మన్నెగూడ, ఆదిభట్ల, మంగళపల్లి, అబ్దుల్లా పూర్ మెట్, గుర్రం గూడ, నాదర్ గుల్, తుర్క యాంజిల్, వంటి గ్రామాలలో వందలాదిగా పంచాయతీ లేఅవుట్లు పుట్టుకొచ్చాయి. అయితే వీటిని హెచ్ఎండిఏ ఏర్పడక ముందే ఏర్పాటు చేశారు. ఆపై విక్రయించారు కూడా. హెచ్ఎండిఏ తెరపైకి వచ్చిన తర్వాత ఈ లేఅవుట్లలో చాలా వరకు క్రమబద్ధీకరించారు. ఇందులో ఏకంగా భారీ భవంతులు నిర్మించారు. నగరం విస్తరించడంతో ఇవన్నీ కూడా అత్యంత విలువైనవిగా మారాయి. అయితే ఇందులో కొన్ని లేఅవుట్లను క్రమబద్ధీకరించలేదు. ఇందులో ఫ్లాట్లను కొనుగోలు చేసిన వారు గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో వారు కొనుగోలు చేసిన భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని వార్తలు రావడంతో ఆందోళన చెందుతున్నారు. సామాజిక మధ్యమాలలో వీటిపై విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. కొనుగోడు దారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. హెచ్ఎండీఏ అధికారులు ఈ లేఅవుట్లను "ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం" ప్రకారం నిషేధిత జాబితాలో చేర్చారు. సెక్షన్ 22 ఏ (1)(ఈ) కింద బ్లాక్ లిస్ట్ లో పెట్టామని అధికారులు పేర్కొన్నారు. ఈ జాబితాలో ఉన్న భూములు, లే అవుట్లను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయదు. పైగా ఆ సర్వే నెంబర్లలో ఆస్తిని ఎవరైనా కొనుగోలు చేసి.. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అధికారుల వద్దకు వస్తే అడ్డగించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అనధికారిక లే అవుట్లను.. వివాదాలు ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయకుండా ఉండడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఇలాంటి లేఅవుట్ల వల్ల భూవివాదాలు పెరిగిపోతుండడం.. కోర్టులలో కేసులు నడుస్తుండడం వల్ల ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భూముల యజమానులు భయపడిపోతున్నారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు కూడా అవకాశం లేకపోవడంతో వారంతా ఆందోళనలో కూరుకుపోయారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

నగరంలో అక్రమ కట్టడాల మాటేంటి

హైడ్రా స్పీడ్ తగ్గిందా? లేక తెర వెనుక పని చేసుకుంటూ పోతోందా? రెండు వారాలుగా హైదరాబాద్‌లో హైడ్రా ఎందుకు సైలెంట్ అయ్యింది? నగరంలో అక్రమ కట్టడాల మాటేంటి? ఇలా రకరకాల ప్రశ్నలు చాలా మందిని వెంటాడుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చింది హైడ్రా వ్యవస్థ. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ పేరుతో వచ్చింది. మొదట్లో యమ దూకుడు ప్రదర్శించింది. ఆ తర్వాత మెల్ల మెల్లగా సైలెంట్ అయిపోయింది. ఇందుకు కారణమేంటి? హైడ్రా తన చర్యలను వేగవంతం చేస్తోంది. ఇప్పటివరకు కూల్చిన వ్యర్థాలను తొలగించిన నిర్మాణదారుణలకు నోటీసులు ఇచ్చింది. రెండు నెలల కిందట అంటే ఆగస్టు 14న నిజాంపేట్ ఎర్రకుంట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనాలను మూడింటిని నేల కూల్చింది. హైడ్రా తన పని తాను చేసుకుపోయింది. వ్యర్థాల్లో ఉన్న ఐరన్‌ను తీసుకెళ్లారు. వ్యర్థాలను అక్కడే వదిలేసి సైలెంట్ అయ్యారు నిర్మాణదారులైన బిల్డర్లు. ఈ వ్యవహారంపై హైడ్రా దృష్టి పెట్టింది. కూల్చిన వ్యర్థాలను తొలగించాలంటూ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఎర్రకుంట చెరువులో ఉన్న వ్యర్థాలను తొలగిస్తోంది హైడ్రా. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నాలాలపై హైడ్రా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. రీసెంట్‌గా సిటీలో వర్షం పడినప్పుడు పలు ప్రాంతాలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. నాలాలను పరిశీలించారు.

వాటిలో చాలా వరకు చెత్త చెదారంతో మూసుకుపోయాయి. దానిపై అక్రమ షాపులు వెలిశాయి. అలాగే ట్రాఫిక్ జామ్ అవుతున్న ఏరియాల్లో ఫుట్‌పాత్‌లపై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించి, అక్రమ కట్టడాలు అడ్డుకోగలిగితే ఎలాంటి వరదలు వచ్చినా కొంతలో కొంత హైదరాబాద్ సేఫ్ అవుతుందని అంటున్నారు సామాన్యులు.

## గోషామహల్ లో భారీగా కుంగిన నాలా రోడ్డు

హైదరాబాద్: గోషామహల్ లో నాలా రోడ్డు రెండవసారి భారీగా కుంగింది. దారుసలామ్ రోడ్డు నుండి చాక్నావాడికి వెళ్లే రోడ్డు లో ప్లైవుడ్ దుకాణాల ముందు ఘటన జరిగింది. మంగళవారం అర్ధరాత్రి రెండు 2గంటల ప్రాంతంలో శివరేజ్ పెద్ద నాలా కుంగిపోయింది. అర్ధరాత్రి కావడంతో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అతిపురాతన మైనా నాలా కావడంతో కుంగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. 200వందల మీటర్ల దూరంలో గతంలో కూడా ఇదే నాలా కుంగింది.

# లక్షా కోట్ల బస్సు మిషన్....

న్యూఢిల్లీ: రూ. 1.75 లక్షల కోట్ల ఖర్చుతో ప్రభుత్వం మెగా బస్ మిషన్..అర్బన్ మొబిలిటీ మిషన్‌లో ఎలక్ట్రిక్ బస్సులు , బస్ స్టాప్‌లు, టెర్మినల్స్, డిపోలతో సహా సంబంధిత మౌలిక సదుపాయాలు సిద్ధం చేయబడతాయి. దేశంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం బృహత్తర ప్రణాళిక సిద్ధం చేసింది. దీని కోసం భారతదేశంలోని అన్ని నగరాల్లో 100,000 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించాలని యోచిస్తోంది. వచ్చే ఐదేళ్లలో ఈ ప్రణాళిక పూర్తవుతుంది. ఈ ప్లాన్‌కు భారత్ అర్బన్ మెగాబస్ మిషన్ అని పేరు పెట్టారు. వీరి బడ్జెట్ రూ. 1.75 లక్షల కోట్లు. ఈ అర్బన్ మొబిలిటీ మిషన్‌లో ఎలక్ట్రిక్ బస్సులు , బస్ స్టాప్‌లు, టెర్మినల్స్, డిపోలతో సహా సంబంధిత మౌలిక సదుపాయాలు సిద్ధం చేయబడతాయి. కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడమే కాకుండా.. మిషన్‌లో 5,000 కిలోమీటర్ల నడక, సైక్లింగ్ రోడ్ల నిర్మాణం ఉంటుంది. ఈ మొత్తం ప్రాజెక్ట్ ప్రత్యేకతలు ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.మిషన్ 2025 లో ప్రారంభించబడుతుంది. 2029-30 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ మిషన్‌ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజా రవాణా వాటాను పెంచాలని కేంద్రం అనుకుంటుంది. తద్వారా ఎక్కువ మంది ప్రజలు తమ వ్యక్తిగత వాహనాలను బయటకు తీయకుండా దానికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభిస్తారు. ఒక మిలియన్ కంటే ఎక్కువ నగరాల్లో కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టడం ద్వారా 2030 నాటికి మొత్తం మోటరైజ్డ్ ట్రిప్‌లలో 60 శాతానికి, 2036 నాటికి 80 శాతానికి ప్రజా రవాణా మోడ్ వాటాను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. నాన్-మోటరైజ్డ్ ట్రిప్స్ అంటే సైకిల్, వాకింగ్ ట్రిప్‌లను 2030 నాటికి మొత్తం పట్టణ పర్యటనలలో కనీసం 50 శాతానికి పెంచాలి.ప్రజలు సైకిళ్లను ఉపయోగించడం ద్వారా బస్ స్టాప్‌లు, పని ప్రదేశాల మధ్య దూరాన్ని తగ్గించడానికి రవాణా సాధనంగా సైక్లింగ్‌ను ప్రోత్సహించాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఇందుకోసం సైక్లింగ్ ట్రాక్‌లు, సైకిళ్ల నిర్మాణానికి అద్దెకు కూడా మిషన్ నిధులు మంజూరు చేస్తుంది. హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, భారతీయ నగరాల్లో 56 శాతం కంటే ఎక్కువ ప్రయాణాలు 5 కి.మీ కంటే తక్కువ పొడవు ఉన్నాయి. ఈ ట్రిప్పులను మోటారు రహితంగా చేయడం ద్వారా, అంటే గుర్తించబడిన మార్గాల్లో సైక్లింగ్ చేసే అవకాశాన్ని అందించడం ద్వారా దీనిని పరిష్కరించాలని మిషన్ యోచిస్తోంది.మిషన్ కోసం బడ్జెట్ రూ. 1.75 లక్షల కోట్లు ? ఇందులో బస్ కార్యకలాపాల కోసం రూ. 80,000 కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్‌గా.. ఐదేళ్ల కాలంలో బస్ స్టాప్‌ల వంటి సహాయక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి రూ. 45,000 కోట్లు ఉన్నాయి. హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒక మీడియా నివేదికలో మాట్లాడుతూ ప్రజా రవాణాను ఇష్టపడే రవాణా మార్గంగా మార్చడం, నడక, సైక్లింగ్‌ను ప్రోత్సహించడం దీని లక్ష్యం. వాయు కాలుష్యాన్ని తగ్గించడం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం ఈ మిషన్ మూడు ప్రధాన లక్ష్యాలు. భారతదేశంలో 65 మిలియన్లకు పైగా నగరాలు ఉన్నాయి. వీటిని మిషన్ లక్ష్యంగా చేసుకుంటుంది.

# కమలానికి అసలు సిసలైన పరీక్ష...

ముంబై,: ఎన్నికల్లో కన్నులొట్టబోయి అధికారంలోకి వచ్చింది బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ. బిజెపి ఒంటరిగానే 370 స్థానాల్లో విజయం సాధించి సొంతంగానే కేంద్రంలో అధికారంలోకి రావాలని భావించింది. ఆ పార్టీ బలం 240 సీట్లతో నిలిచిపోయింది. దీంతో మిత్రుల మద్దతుతో అధికారంలోకి రాగలిగింది. అయితే క్రమేపి ఆ పార్టీ పరిస్థితి మారుతోందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. కానీ తాజాగా రెండు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో బిజెపి మంచి ఫలితాలే సాధించింది.రెండు రాష్ట్రాల్లో బిజెపి అనూహ్య ఫలితాలు సాధించింది. హర్యానాలో మంచి విక్టరీ సాధించింది. జమ్మూ కాశ్మీర్లో సైతం తన ప్రభావాన్ని చాటుకుంది. హిందువులు అధికంగా ఉండే జమ్మూలో బిజెపి ఘనవిజయం సాధించింది. కాశ్మీర్ విషయానికి వచ్చేసరికి మాత్రం పట్టు సాధించలేకపోయింది. మొత్తానికి అయితే సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన ఈ ఎన్నికలు బిజెపికి కొత్త ఉత్సాహం ఇచ్చాయి. ముఖ్యంగా హర్యానాలో కాంగ్రెస్ పార్టీ పాగా వేస్తుందని సర్వే సంస్థలు అంచనా వేశాయి. కానీ ఆ అంచనాలకు భిన్నంగా అధికారాన్ని మరోసారి అందుకుంది భారతీయ జనతా పార్టీ. దేశంలో ఇండియా కూటమి బలం పెరుగుతోందని విశ్లేషణలు వస్తున్న తరుణంలో బిజెపికి ఈ విజయం ఉపశమనమే. అయితే వచ్చే ఏడాది జరగనున్న నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఆ పార్టీకి అసలు సిసలు పరీక్ష. మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ రాష్ట్రాల్లో బిజెపి చాలా రకాలుగా రాజకీయాలు చేసింది. తమకున్న బలానికి మించి మిగతా రాజకీయ పార్టీలతో ఒక ఆట ఆడేసింది. అది ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. దీంతో అక్కడ విజయం అనేది అంత ఈజీ కాదు. అందుకే ఆందోళన చెందుతోంది భారతీయ జనతా పార్టీ. ప్రతి రాష్ట్రం ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి కూడా. వాటిని అధిగమించి బిజెపి మంచి ఫలితాలు సాధించడం అంటే ఆషామాషి కాదు.బీహార్లో అయితే నితీష్ తరచూ కూటమిలను మార్చారు.ఆర్జెడితో జత కట్టిన ఆయన కొద్ది రోజులకే ఆ పార్టీ నుంచి దూరమయ్యారు.మళ్లీ బిజెపికి చేరువ అయ్యారు.అయితే మరోసారి బిజెపికి హ్యాండిచ్చి ఆర్జెడితో చేతులు కలిపారు. అది కూడా మూన్నాళ్ళ ముచ్చటగా ఉంది. ఇప్పుడు వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో ఆయన కలిసి వెళ్తారా? లేదా? అన్నది ప్రశ్నార్థకమే. ఢిల్లీలో బిజెపి అధికారం చేపట్టి చాలా రోజులు అవుతోంది. అమ్ ఆద్మీ పార్టీ వచ్చిన తర్వాత ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి రాలేదు. పైగా ఆప్ పంజాబ్లో సైతం పాగా వేసింది. సరిగ్గా ఎన్నికల ముంగిట ఢిల్లీ సీఎంగా ఉన్న కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసింది. అధికారంలోకి వచ్చే అవకాశాన్ని కోల్పోయింది. బిజెపి చేసిన తప్పిదానికి కేజ్రీవాల్ భారీ స్కెచ్ వేశారు. ఏకంగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి అదే పార్టీకి చెందిన వ్యక్తిని నియమించారు. ఆయనను ఆపే శక్తి బిజెపికి లేదని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ ఆడిన వైకుంఠపాళీ అక్కడ ప్రజలకు తెలియంది కాదు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారు. శివసేన, ఎన్సీపీని టార్గెట్ చేసుకుని బిజెపి ఆడిన గేమ్ అక్కడ ప్రజలను సైతం నివ్వెరపరిచింది. అక్కడ అధికారంలోకి రావడం అంత ఈజీ కాదని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.×జార్ఖండ్లో సైతం ప్రాంతీయ పార్టీలతో ఒక గేమ్ ఆడింది బిజెపి.కేంద్ర దర్యాప్తు సంస్థలను వాడింది. దీంతో అక్కడి ప్రజలతో పాటు రాజకీయ పార్టీల్లో బిజెపి పై ఒక రకమైన భావం ఏర్పడింది. అక్కడ కూడా ఏమంత పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఈ నాలుగు రాష్ట్రాల్లో బిజెపి నెగ్గకు రాకపోతే.. చరిత్ర మసకబారి పోయే ప్రమాదం ఉంది. సార్వత్రిక ఎన్నికల ముంగిట సీన్ మారనుంది.

# ఫేక్ కాల్స్ కట్టడి కోసం చట్టం

న్యూఢిల్లీ: గత కొద్దిరోజులుగా అంతర్జాతీయ, దేశీయ విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఇటువంటి కాల్స్ రావడంతో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ పరిణామం గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా ఆందోళనకరంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. విమానాల రాకపోకలకు సంబంధించి బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. ఈ క్రమంలో చట్టాలను మార్చడానికి సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతోంది. ఇదే విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "సంఘవిద్రోహ శక్తులు చేసే పని వల్ల ప్రయాణికుల విలువైన సమయం వృధా అవుతోంది. వారికి సౌకర్యాలు కల్పించడం విమానయాన సంస్థలకు ఇబ్బందికరంగా మారుతోంది. అందువల్లే కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడుతోందని" రామానాయుడు వ్యాఖ్యానించారు.దేశ వ్యాప్తంగా పలు విమానశ్రయాల నుంచి వందల కొద్ది విమానాలు అంతర్జాతీయంగా, జాతీయంగా రాకపోకలు సాగిస్తాయి. వీటిల్లో కొన్ని విమానాలకు పదుల సంఖ్యలో బాంబు హెచ్చరికలు వస్తున్నాయి. దీనివల్ల విమానయాన సంస్థలు ఇబ్బంది పడుతున్నాయి. ప్రయాణికు లకు చుక్కలు కనిపిస్తున్నాయి. అయితే ఈ బెదిరింపులు ఎవరు చేస్తున్నారు? అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి? అనే విషయాలను కనుక్కోవడం అధికారులకు తీరా ఇబ్బందిగా మారింది. అయితే ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపు కాల్స్ మొత్తం ఫేక్ అని తెలుస్తోంది. ఇదే విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. " విమానయాన శాఖకు కఠినమైన ప్రోటోకాల్ ఉంది. విమానాలకు బెదిరింపులు వచ్చినపుడు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ విధి విధానాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుంది.. విమానాల రాకపోకలకు ఆటంకం కలిగించి.. బూటకపు ఫోన్ కాల్స్ చేసే వ్యక్తులు భవిష్యత్తులో ఫ్లైట్ లలో జర్నీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించే నిర్ణయాన్ని తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని" రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు.అక్టోబర్ 14 నుంచి ఇప్పటివరకు సుమారు 100 విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి.. ఇప్పటికే కేంద్రమంత్రి సంబంధిత అధికారులతో ఈ వ్యవహారంపై చర్చలు జరిపారు. విమానయాన భద్రతా నిబంధనలను సవరించే అవకాశాన్ని ఆయన పరిశీలిస్తున్నారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టాన్ని సవరించేందుకు పౌర విమానా శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు చర్చలు జరుపుతున్నారు. అయితే ఇది ఫేక్ కాల్స్ అయినప్పటికీ.. ప్రయాణికుల భద్రత, క్షణ విషయంలో రాజీ పడబోమని రామానాయుడు చెబుతున్నారు.. శనివారం 30కి పైగా అభిమానులకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చా. ఆదివారం కూడా మరో 24 విమానాలకు అలాంటి కాల్స్ వచ్చాయి. విస్తారా, ఆకాశ ఎయిర్, ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలకు ఇటువంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి.

# పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు

కరీంనగర్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండు నందు రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కమిషనరేట్ లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు కమీషనరేట్ శిక్షణ కేంద్రంలోని శిక్షణ కానిస్టేబుళ్లు సైతం ఇందులో పాల్గొన్నారన్నారు. దాదాపు 200 మంది రక్తదానం చేసారని తెలిపారు. సేకరించిన ఈ రక్తాన్ని కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అందిస్తున్నామన్నారు. పోలీసులతో పాటు ప్రజలు కూడా వచ్చి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు, ఎ. లక్ష్మీనారాయణ, అడిషనల్ డీసీపీ ఏ ఆర్, అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్, మాధవి, నరేందర్,వెంకటరమణ, కమిషనరేట్ లోని ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్ ,విజయకుమార్, జాన్ రెడ్డి, స్వామి , ప్రకాష్ గౌడ్ ,రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్, కుమార స్వామి, జానీమియా, శ్రీధర్ రెడ్డి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ లేకుండా రాజకీయాలు

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ ఫిజికల్ ప్రజెన్స్ లేకుండా కీలకమైన పరిణామాలు జరిగిపోతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తర్వాత ఫామ్ హౌస్ కు వెళ్లిన కేసీఆర్ అప్పటి నుండి చిన్న ప్రకటన కూడా రిలీజ్ చేయలేదు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో తన పేరుపై సోషల్ మీడియా ఖాతాలను ప్రారంభింపచేశారు. కానీ అందులో పోస్టులు పెట్టడం ఆపేశారు. అసలు రాజకీయంగా పూర్తిగా సైలెంట్ అయిపోయారు. పార్టీ నేతలకూ ఆయన సలహాలు, సూచనలు ఇస్తున్న సూచనలు కూడా కనిపించడం లేదు. పూర్తిగా కేటీఆర్ మాత్రం ఒంటరిగా పార్టీని లాగుతున్నారు. మధ్యలో హరీష్ కూడా తన వంతు సాయం చేస్తున్నారు. అయితే మొత్తం కేటీఆరే కనిపిస్తున్నారు. కల్వకుంట్ల కవితకు బెయిల్ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి వస్తారన్న ప్రచారం జరిగింది. పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయని కారణంగా రైతుల్లో ఉన్న అసంతృప్తిని ఉద్యమంగా మార్చేందుకు ఆయన సిద్ధమవుతున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెప్పాయి. ఒకటి రెండు రోజుల్లో టూర్ షెడ్యూల్ రెడీ అవుతుందని కూడా అన్నారు కానీ రెండు నెలలు గడుస్తున్నా ఆయన బయటకు రాలేదు. వస్తారన్న నమ్మకం కూడా ఇప్పుడు బీఆర్ఎస్ నేతలకు లేదు. దీనికి కారణం కేటీఆర్ కూడా .. కేసీఆర్ వస్తారని ఉద్యమాలు చేద్దామని చెప్పడం లేదు. ఎవరైనా కేసీఆర్ వస్తే బాగుండనే సహాలిస్తున్నా వెంటనే తుంచేస్తున్నారు. కేసీఆర్ లేని లోటును తీర్చేలా తానే ప్రతీ దానికి ముందు ఉండేలా చురుకుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాజకీయాలు చాలా వేడి మీద ఉన్నాయి. ఒక్కో అంశం హాట్ టాపిక్ అవుతోంది. మొదట రుమమాఫీ అంశంతో బీఆర్ఎస్ ఉద్యమం చేసినంత పని చేసింది. ఈ కారణంగా అందరికీ రుమమాఫీ కాలేదని.. కొంత మందికి పెండింగ్ ఉందని ప్రభుత్వం అంగీకరించాల్సి వచ్చింది. తర్వాత కేటీఆర్ పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల దుమారం రేగింది. అది కేసీఆర్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టే విమర్శలే. అయినా స్పందించలేదు. తర్వాత గ్రూప్ వన్ వివాదం తెరపైకి వచ్చింది. అప్పటికి మూసీ వివాదం రేపిన చిచ్చు అలాగే ఉంది. మరి కొంత కాలం ఈ మూసీ వివాదం ఉంటుంది. అయినా కేసీఆర్ వైపు నుంచి కనీస స్పందనలేదు. పూర్తిగా రాజకీయాలపై కేసీఆర్ ఇప్పుడు వ్యతిరేకతతో ఉన్నారని ఆయన స్పందించడానికి కూడా సిద్ధంగా లేరని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.కేటీఆర్ తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు.అందువల్ల ఆయన రాజకీయాల్లో ఢక్కా మొక్కీలు ఎదుర్కోలేదు. ఇప్పుడు అసలైన ప్రతిపక్ష నేతగా అనేక సవాళ్లను ఆయన ఎదుర్కోవాల్సి ఉంది.ఇప్పుడు ఎన్నో ఎదురు.దెబ్బలి తిని రాటు దేలితేనే రాజకీయాల్లో మంచి భవిష్యత్ ఉంటుందన్న ఉద్దేశంతో కేటీఆర్‌కు ఫుల్ చార్జ్ ను కేసీఆర్ అప్పగించారని అంటున్నారు. ఎంతో క్లిష్టమన సందర్భంలో తప్పి.. ఇతర విషయాల్లో కనీసం సలహాలు కూడా ఇవ్వడం లేదని మొత్తం కేటీఆర్ సామర్థ్యానికి వదిలేశారని చెబుతు న్నారు. కేటీఆర్ కూడా ఇప్పుడు తనను తాను నిరూపించడానికి ఎలాంటి సవాళ్లనైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారని ..అంటున్నారు. కేసీఆర్, కవిత ఇప్పుడల్లా మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్ లోకి వచ్చే చాన్స్ లేదని అంటున్నారు.

# టీబీజేపీ సెట్ రైట్ అయినట్టేనా?

హైదరాబాద్: తెలంగాణ బీజేపీలో అంతా సెట్ రైట్ అయినట్టే కనిపిస్తోంది. ఇంతవరకూ ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉన్ననేతలు..ఒక్కతాటిపైకి వచ్చారు. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంఛార్జ్ సునీల్‌బన్సాల్ పర్యటన, నేతలతో కీలక సమావేశాల నేపథ్యంలో కాషాయ నేతలంతా ఏకమయ్యారు. దీంతో కమలం పార్టీలో సరికొత్త జోష్ కనిపిస్తోంది. ఇదే జోష్‌లో మూసీ అంశంలో ప్రభుత్వంపై పోరాటానికి కార్యాచరణ ప్రకటించింది..తెలంగాణ బీజేపీ. మూసీ బాధితుల కోసం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఈ 25న ఇందిరాపార్క్ దగ్గర ధర్నా కూడా చేపట్టింది తెలంగాణ బీజేపీ..మరోవైపు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన బీజేపీ నేతల బృందం.. ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసం, హిందూ సంఘాలపై కేసుల నమోదుపై ఫిర్యాదు చేసింది. పోలీసుల లాఠీచార్జ్‌లో గాయపడ్డ వారి వివరాలను గవర్నర్‌కు అందజేశారు..బీజేపీ ప్రతినిధులు. రాష్ట్రంలో ఆలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని గవర్నర్‌ను కోరారు. అటు ఇదే అంశంపై డీజీపీ జితేందర్‌ను కూడా కలిసి ఫిర్యాదు చేశారు..బీజేపీ నేతలు.అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది ఎమ్మెల్యే, ఎనిమిది ఎంపీ సీట్లను గెల్చుకున్న కమలం పార్టీ..గతంతో పోలిస్తే రాష్ట్రంలో ప్రాతినిధ్యం పెంచుకుంది. అయినా ఆ స్థాయిలో పార్టీ ఎలాంటి యాక్టివిటీ చేపట్టలేదనే నిరుత్సాహం బీజేపీ శ్రేణుల్లో ఉంది. పార్టీ సభ్యత్వ కూడా ఆశించిన స్థాయిలో జరగడం లేదన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా, మూసీ పునరుజ్జీవం కార్యక్రమాలపై పార్టీ విధాన నిర్ణయం తెలియక ఎమ్మెల్యేలు, ఎంపీలు తలో మాట మాట్లాడుతున్నారు. ఈ భిన్నవాదనలతో క్యాడర్‌లో కూడా అయోమయం నెలకున్న పరిస్థితి.పార్టీ సీనియర్




నేత, ఎంపీ ఈటల రాజేందర్ పార్టీ పేరుతో కాకుండా సొంతంగాప్రజా ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. హైడ్రా, మూసీ బాధితుల విషయంలో ఆయన సొంతంగానే వెళ్లారు. అదే సమయంలో ప్రభుత్వం తెచ్చిన హైడ్రాను ఈటల రాజేందర్ వ్యతిరేకిస్తుంటే..మెదక్ ఎంపీ రఘునందన రావు, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి సమర్థించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ గ్రూప్-1 వ్యవహారం, ముత్యాలమ్మ గుడి వివాదంపై ప్రభుత్వంపై పోరాటం చేపట్టారు. ఇలా నేతలు పార్టీ తరపున స్టాండ్ తీసుకోకుండా వేర్వేరు అజెండాలతో ముందుకు వెళ్తుండడం.. క్యాడర్‌లో గందరగోళానికి కారణమవుతుంది. పార్టీ నేతల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందన్న చర్చ కూడా సాగుతోంది. దీంతో ఈ పరిస్థితి అడ్డుకట్ట వేయాలని డిసైడ్ అయింది..పార్టీ. ఇకపై ఒక్కో నేత ఒక్కో అజెండాతో ముందుకు వెళ్లకుండా..పార్టీ అజెండానే ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని అధిష్ఠానం స్పష్టం చేసింది. మరి బన్సల్ గీతోపదేశంతో పార్టీలో ఇంకా ఎలాంటి మార్పులు జరుగుతాయో చూడాలి.

# చెరువులను తలపిస్తున్న బెంగళూరు రోడ్లు

బెంగళూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఎఫెక్ట్ బెంగళూరుపై తీవ్రంగా పడింది. నిన్న సాయంత్రం మొదలైన వర్షం ఇవాళ తెల్లవారుజాము వరకు పడింది. దీంతో నగరం రాత్రికి రాత్రే అతలాకుతలమైంది. రహదారులు వాగుల్లా మారిపోయాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు వందలాది కాలనీలు నీట మునిగాయి. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బెంగళూరు రూరల్ జిల్లా లో భారీ వర్షం పడింది. ఇక్కడ 17 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. గొట్టిగెరె, చౌడేశ్వరి, యలహంక న్యూ టౌన్ లాంటి ప్రాంతాలు వరద బీభత్సానికి అల్లాడిపోతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగారు. బాధితులను పడవల సాయంతో బయటకు తీసుకొస్తున్నారు.మూడు రోజులుగా బెంగళూరులో వానలు పడుతున్నాయి. దీంతో జనజీవనం స్తంభించి పోయింది. ఎటు చూసినా మోకాలి లోతు నీరు కనిపిస్తోంది. పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఉత్తర బెంగళూరులోని దొడ్డబొమ్మసంద్ర సరస్సు ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఈ సరస్సు ఉప్పొంగడం గత 17 ఏళ్లలో ఇదే తొలిసారి. హెబ్బాల్ లోని టాటా నగర్ నీటి మునిగింది. మోకాలి లోతు నీరు వచ్చి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెస్క్యూ సిబ్బంది వరద బాధితులకు ఆహారం, తాగునీరు సరఫరా చేస్తున్నారు.బీబీఎంపీ(బృహత్ బెంగళూరు మహానగర పాలికె) నివేదిక ప్రకారం.. యలహంకలో కేవలం 6 గంటల వ్యవధిలో 157 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. యలహంకలో వెయ్యికి పైగా ఇళ్లు నీట మునిగాయి. అధికారులు మరింత వరద నీరు అక్కడికి వచ్చి చేరకుండా చర్యలు చేపట్టారు. కుండపోత వాన కారణంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. బెంగళూరు నగరంలోని అన్ని స్కూళ్లకు సెలవు ప్రకటించింది.

# పబ్ కి వెళ్తే... అడ్డంగా బుక్కైనట్టే....

హైదరాబాద్: ఒంటరిగా పబ్ కు వెళ్తే.. పరిచయం లేకుండానే అమ్మాయిలు పక్కకొస్తున్నారు.. సొల్లు కార్చి.. తీరా జేబులు చూసుకునే సరికి.. చెవులు దద్దరిలే మ్యూజిక్. కళ్ళు మిరమిట్లు గొలిపే లైటింగ్.. ఒకరి కాదు ఇద్దరు కాదు.. వందల మంది.. తాగేవాళ్లు తాగుతుంటారు. తూగే వాళ్ళు తూగుతుంటారు. మొత్తంగా అదొక నిషా రాజ్యం. వ్యసనపరులు ఇష్టానుసారంగా వ్యవహరించే మత్తు ప్రపంచం. అలాంటి ప్రపంచంలో అడుగు పెట్టే వాళ్లకు మత్తు లభించే సంగతేమోగాని.. జేబులకు చిల్లు పెట్టే కార్యం మాత్రం దర్జాగా సాగిపోతోంది. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో గచ్చిబౌలి, బంజారా హిల్స్, మాదాపూర్ వంటి ప్రాంతాలలో పబ్ లకు కొదవ ఉండదు. పైగా ఈ ప్రాంతాలలో ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉంటారు. కాస్త విశ్రాంతి పొందాలని పబ్ లకు వెళ్లేవారు నిలువు దోపిడీకి గురికావాల్సి వస్తోంది. పబ్ కు వెళ్ళిన వెంటనే పక్కనే ఒక అందమైన అమ్మాయి పరిచయం లేకపోయినప్పటికీ పలకరిస్తుంది. ఆ తర్వాత ఓ నవ్వు నవ్వి వివరాలను తెలుసుకుంటుంది. తన బాయ్ ఫ్రెండ్ రాలేదని.. ట్రాఫిక్ జామ్ లో చిక్కుకుపోయాడని కల్లబొల్లి కబుర్లు చెప్పి మాటల్లో పెడుతుంది. ఇవన్నీ నిజమేనని సొల్లు కార్చితే.. చేయాల్సిన పని మొత్తం చేసేసి వెళుతుంది. ముందుగా మాటల్లో పెట్టి.. ఆ తర్వాత వలపు బాణాలు వేస్తుంది. కౌగిట్లోకి తీసుకొని.. అందరు చూస్తుండగానే ముద్దులు పెడుతుంది.ఆ తర్వాత సిగరెట్ వెలిగించి? తను కూడా దమ్ముల మీద దమ్ములు లాగుతుంది. ఆ తర్వాత చీర్స్ అంటూ మందు తాగుతుంది. చేతిలో చేయి వేసి కాలు కదుపుతుంది.రొమాన్స్ చేద్దామంటూ కాలు మీద కాలు వేస్తుంది. ఆ తర్వాత ఆ మైకం నుంచి సదరు వ్యక్తి తేరు కునే లోగానే మాయమవు తుంది. ఈలోగానే పబ్ నిర్వాహకులు బిల్లు చేతులో పెడుతున్నారు. వేలకు వేలను వసూలు చేస్తున్నారు.హైదరాబాదు నగరంలోని పలు పబ్ లలో ఈ తరహా దందా దర్జాగా సాగుతోంది. ఇలాంటి వ్యవహారాలపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. పబ్ ల నిర్వాహకు లు ఏమాత్రం మారడం లేదు.పైగా ఇతర ప్రాంతాల నుంచి అందమైన యువతులను తీసుకొచ్చి.. ఇలాంటి చీకటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఓ పబ్ లో నిర్వాహకులు ఇలాంటి వ్యవహారాలు చేపట్టి కస్టమర్ల నుంచి భారీగా లాగారు. బంజారాహిల్స్ లోని ఓ పబ్ లో అమ్మాయిలను తీసుకువచ్చి దర్జాగా ఆ సాంఘిక కార్యకలాపాలు చేపట్టారు. ఇక ఇటీవల ఓ పబ్ లో పోలీసులు దాడులు చేశారు. 42 మందిని అదుపు లోకి తీసుకు న్నారు. ఇందులో 20మంది వివాహితులు. 22 మంది యువతులు. వీరంతా కూడా ఆర్థిక అవసరాలకు పబ్ కు వెళ్తున్నారు.అక్కడికి వచ్చిన వారితో చనువుగా ఉంటూ పబ్ నిర్వాహకులు చెప్పినట్టు చేస్తున్నారు.ఆ తర్వాత బిల్లుపై కమిషన్ తీసుకొని ఆర్థిక అవసరాలను తీర్చుకుంటున్నారు. ఇదే విషయాన్ని పోలీసుల ఎదుట చెప్పి ఆ మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. అయితే ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పబ్‌లకు వెళ్లేవాళ్లు జాగ్రత్తగా ఉండాలని..ముక్కు ముఖం తెలియని మహిళలు పక్కకు వచ్చి కూర్చొని రకరకాల విన్యాసాలు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. గతంలో బంజారాహిల్స్ లోని కొన్ని పబ్ లలో 175 మందిని ఇదే తరహా లో.. మాదాపూర్ లోని ఓ పబ్ లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**